

కొత్త నాటకానికి తెరతీశారు

# అఖండ భూమి


AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 355 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 10-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




యూరియాపై బీఆర్ఎస్ బూటకపు ప్రచారం

## ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజాను పూర్తిగా నియంత్రణలోకి తీసుకొస్తున్నాం

### ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా సోడమ్ మండలం అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లో గుర్తించిన ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (పక్షి ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

NIHSAD, భోపాల్ ప్రయోగశాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా భారత ప్రభుత్వ పశుసంవర్ధక & డెయిరీయింగ్ శాఖ ద్వారా ఫిబ్రవరి 8న వ్యాధి నిర్ధారణ జరిగినట్లు ఆయన వెల్లడించారు.



రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా సోడమ్ మండలం అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లో గుర్తించిన ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (పక్షి ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని మిగతా 2లో

## 'పరీక్షలంటే ఒక ఉత్సవం'



ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం 'పరీక్షా పే చర్చా' 2026 రెండో ఎపిసోడ్‌లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు.

పరీక్షల సమయంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని ఎలా అధిగమించాలి? బోర్డు, పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో ఎలా సిద్ధం కావాలనే అంశాలపై ప్రధాని కీలక సూచనలు చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం 'పరీక్షా పే చర్చా' 2026 రెండో ఎపిసోడ్‌లో భాగంగా విద్యార్థులు, మిగతా 2లో

## విమర్శలు ఎదురైనప్పుడల్లా లడ్డూ అంశాన్ని వాడుకుంటున్నారు

### శ్రీవారి కీర్తి, పవిత్రతను దెబ్బతీసేలా నిరంతరం అబద్ధాలు

హిందూధర్మాన్ని బలిపెట్టే స్థితికి తీసుకొచ్చిన చంద్రబాబు

వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో--ఆర్డినేటర్ కన్నబాబు

సిట్ నివేదికలో ఎలాంటి ఆధారాలు లేవని తేలినా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న కన్నబాబు

రాజకీయాల కోసం తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం

తమ హయాంలోనే 3,000 ఆలయాలు నిర్మించామని వెల్లడి

తప్పుడు ఆరోపణలపై ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని వ్యాఖ్యలు



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే తిరుపతి లడ్డూ వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తీవ్రంగా ఆరోపించారు. మిగతా 2లో

## అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు



- సీఎంపై వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబుకు బెయిల్
- విడుదలవుతున్న సమయంలోనే మరో కేసు తెరపైకి
- పోలీసులతో దురుసు ప్రవర్తన కేసులో 14 రోజుల రిమాండ్
- ఈ నెల 22 వరకు అంబటికి జ్యుడీషియల్ కస్టడీ
- తిరిగి రాజమహేంద్రవరం జైలుకే అంబటి

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఒక కేసులో ఊరట లభించినా, మిగతా 2లో

## ఉత్పత్తులకు బ్రాండింగ్, నాణ్యతే ముఖ్యం

### సీఎం చంద్రబాబు అసంతృప్తి.. మంత్రులకు క్లాస్

### అన్నీ మీకే తెలుసనుకుంటున్నారా..?

### 'క్వాంటం కంప్యూటింగ్'తో రాజధాని రూపురేఖలు మారుతాయి

### స్వయం సహాయక సంఘాల కోసం 'స్వయం' పేరుతో ప్రత్యేక బ్రాండ్

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి

రూ.300 కోట్లతో ఎస్టీపీల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన

రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు.

ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.

నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్ జోడిస్తేనే మెరుగైన మార్కెట్ సాధ్యమవుతుందని, ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం 'స్వయం' అనే పేరుతో ప్రత్యేక బ్రాండ్ ఏర్పాటు చేశామని తెలిపారు.


ఈ బ్రాండ్ ద్వారా వారి ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుందన్నారు.

అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండ్ తీసుకురావాలని సూచించారు.

పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు.

రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు. ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. మిగతా 2లో

అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండ్ తీసుకురావాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు.



## తిరుమల శ్రీవారికి అపచారం.. పీవీఎన్ మాధవ్ స్ట్రాంగ్ వార్నింగ్




- దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ విద్యార్థుల అస్వస్థత ఘటన పై దర్యాప్తు చేయాలి
- తిరుమల వెంకటేశ్వరస్వామికి అపచారం జరిగితే చూస్తూ ఊరుకోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హెచ్చరించారు.
- తిరుపతిలో నిర్వహించిన బీజేపీ కమల వికాసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

తిరుమల వెంకటేశ్వరస్వామికి అపచారం జరిగితే చూస్తూ ఊరుకోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హెచ్చరించారు. తిరుపతిలో మిగతా 2లో

## యురేనియం శుద్ధి ఆపబోం

తమ విధానాలను నిర్దేశించే హక్కు ఎవరికీ లేదని తేల్చిచెప్పిన విదేశాంగ మంత్రి

అమెరికాతో చర్చలు జరుగుతున్నప్పటికీ అణు విధానంలో మార్పు ఉండబోదని వెల్లడి



అణు కార్యక్రమం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ మిగతా 2లో

## మన జట్టు చాలా స్ట్రాంగ్.. టీమ్ యూఎస్‌కు ఆల్ ది బెస్ట్

అమెరికా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

తమది చాలా బలమైన జట్టని కొనియాడిన అధ్యక్షుడు

గత వరల్డ్ కప్‌లో పాకిస్థాన్‌కు షాకిచ్చిన యూఎస్‌ఏ

భారత్, పాకిస్థాన్‌లతో ఒకే గ్రూప్‌లో ఉన్న అమెరికా



టీ20 ప్రపంచకప్ 2026 సందడి ఇప్పుడు అమెరికాను కూడా తాకింది. ఏకంగా ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ మెగా టోర్నీపై స్పందించడమే కాకుండా, తమ దేశ జట్టుకు మిగతా 2లో

## డాలస్‌లో కాదు.. పాక్‌లో ఉన్నట్లుంది!.. అమెరికా నేత ఆవేదన

అమెరికాలో ముస్లిం వలసల పెరుగుదలపై రిపబ్లికన్ పార్టీకి చెందిన కాంగ్రెస్ సభ్యుడు బ్రాండెన్ గిల్ ఆందోళన వ్యక్తం చేశారు.



న్యూయార్క్: అమెరికాలో ముస్లిం వలసల పెరుగుదలపై రిపబ్లికన్ పార్టీకి చెందిన కాంగ్రెస్ సభ్యుడు బ్రాండెన్ గిల్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా టెక్సాస్ రాష్ట్రంలో మిగతా 2లో

## 'శ్రీవారి భక్తులకు చంద్రబాబు, పవన్ క్షమాపణలు చెప్పాలి'



- నిజం చెబుతుంటే మాపై దాడులు
- జంతువుల కొవ్వు కలవలేదని సిట్ స్పష్టం చేసింది
- తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ముక్కు నేలకు రాసి భక్తులకు క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు మిగతా 2లో

## 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి అన్నార్తుల ఆకలి తీరుస్తున్నాం.

### కూటమి కట్టుబడి ఉంది

### ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇచ్చే విధంగా ముందుకు వెళ్లాలి

### స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ పాలనలో రావాలి

స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ పాలనలో రావాలని అందరినీ కోరుతున్నాను.

అవుట్ డేటెడ్, అవసరం లేని చట్టాలను సమీక్షించుకుని ముందుకు వెళ్దాం.

మెరుగైన ఫలితాలు సాధించడానికి ఎలాంటి లక్ష్యాలు కావాలో నిర్దేశించుకుని అంతా కలిసి పని చేద్దాం.

2026-27లో అనుకున్న లక్ష్యాలను సాధించేలా మన కార్యాచరణ ఉండాలి

రాష్ట్ర రాజధాని అమరావతిలో మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది

ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించుకుంటున్నామని తెలిపారు.

పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 11,328 కోట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.

జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 10 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభం అయ్యాయన్నారు.

నగర వనాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అటవీశాఖ ద్వారా చేపడుతున్నామని పవన్ పేర్కొన్నారు.

తక్కువ ఆర్థిక వనరులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.



జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 10 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభం అయ్యాయన్నారు. నగర వనాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అటవీశాఖ ద్వారా చేపడుతున్నామని పవన్ పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. నిధుల కొరత ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేస్తున్నా మన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో మంత్రులు, మిగతా 2లో

## మహాపచారం.. ప్రభుత్వం వదలిపెట్టదు



- తిరుమల శ్రీవారికి మహాపచారం చేసిన వారిని ప్రభుత్వం వదలిపెట్టదని అని మంత్రి గొట్టిపాటి రవి హెచ్చరించారు.
- తిరుమల లడ్డూ నెయ్యి టెండర్లు సడలించి వైసీపీ నేతలు అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

తిరుమల శ్రీవారికి మహాపచారం చేసిన వారిని ప్రభుత్వం వదలిపెట్టదని అని మంత్రి మిగతా 2లో

# కొండవీడు ఉత్సవాల ముగింపు ప్రత్యేక కథనం...

చరిత్రను వర్తమానానికి అన్వయించి.. కొండవీడు ఉత్సవాల నిర్వహణతో ప్రత్తిపాటి తన సమర్థత చాటుకున్నారు : బీసీ జనార్ధన్ రెడ్డి

14 వ శతాబ్దంలో ప్రోలయ వేమారెడ్డి కొండవీడును నిర్మిస్తే..నేడు ప్రత్తిపాటి దాన్ని పునర్నిర్మించారు : డిప్యూటీ స్పీకర్ రఘురామ.

గతాన్ని మరవకుండా. వర్తమానాన్ని సంతోషంగా మార్చుకోవాలన్నముఖ్యమంత్రి సూచనను ప్రత్తిపాటి ఆచరణలో నిజం చేశారు. : బీసీ జనార్ధన్ రెడ్డి.

జనం.. జనం..ప్రభంజనం, ఉత్సవాల్లో ఎటుచూసినా జనమే : బీసీ జనార్ధన్ రెడ్డి.

పల్నాటి కొండవీటి సింహం ప్రత్తిపాటి : రఘురామ.

పల్నాటి యుద్ధం.. మినీ మహాభారతం. గొప్ప చరిత్ర సంరక్షణలో ప్రత్తిపాటి పల్నాడు గడ్డపైనే మేటిగా నిలిచారు : జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

ఈసారి జరిగే ఉత్సవాల్లో ప్రజలకు రెట్టింపు ఆనందం, అంతులేని ఉత్సాహం అందిస్తాం : ప్రత్తిపాటి.

కొండవీడు ఘాట్ రోడ్ నిర్మాణంలో ప్రత్తిపాటి కష్టం ఎంతో ఉంది : హిమాంశు శుక్లా ( నెల్లూరు కలెక్టర్).

ఆనాడు ఆయన అసాధ్యాన్ని సుసాధ్యం చేయబట్టే..నేడు ఈ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నాం : హిమాంశు శుక్లా.








**చిలకలూరిపేట ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** మన ప్రియతమ నాయకుడు చంద్రబాబు తరచూచెప్పే మాటను మాజీమంత్రి ప్రత్తిపాటి ఆచరణసాధ్యం చేశారని, గతాన్ని విస్మరించకుండా, ఆ జ్ఞాపకాలు, అనుభవాలతో వర్తమానాన్ని సంతోషంగా మార్చుకోవాలనే సీఎం సూచనను కొండవీడు ఉత్సవాల నిర్వహణతో ప్రత్తిపాటి నిజం చేశారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి అంబరాన్నంటేలా సాగిన కొండవీడు ముగింపు ఉత్సవాల వేడుకకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు ప్రత్యేక అతిథులుగా హాజరై సందడి చేశారు. భారీగా తరలివచ్చిన జనంతో కొండపైకి వెళ్లడానికి మంత్రి, డిప్యూటీ స్పీకర్ తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఎట్టకేలకు రాత్రికి కొండపైకి చేరుకొని గీతామాధురి గానకచేరి, కాంతారా ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల్ని వారు వీక్షించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ సింహమంటి చిన్నోడే.. వేటకొచ్చాడే పాటకు స్టెప్పులేసి యువతను ఉర్రూతలూగించారు. చివరి నిమిషంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ వేడుకలకు విచ్చేసి, అధికారులకు కనిపించి వెనుదిరిగారు. కార్యక్రమాల వీక్షించిన తర్వాత మంత్రి, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యేలు పర్యాటకుల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**ఎటు చూసినా, జనంజనం.. ప్రభంజనం : జనార్ధన్ రెడ్డి**

కొండవీడు ఉత్సవాలకు రావాల్సిందేనని ప్రత్తిపాటి గట్టిగా పట్టుబట్టారని, ఆయన కోరిక మన్నించి ముగింపు వేడులకు వస్తే, ఇక్కడ ఎటుచూసినా జనం..జనం..ప్రభంజనమే కనిపించిందని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. కొండపైకి రావడానికే మాకు 2 గంటలకు పైగా సమయం పట్టిందని జనార్ధన్ రెడ్డి చెప్పారు. కష్టపడి వచ్చిన మాకు.. ఇక్కడి కార్యక్రమాలు.. జనాల ఉత్సాహం చూశాక ఎక్కడలేని సంతోషం కలిగిందన్నారు.

**పల్నాటి కొండవీటి సింహం ప్రత్తిపాటి : డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు**

14 వ శతాబ్దంలో రాజు ప్రోలయ వేమారెడ్డి కొండవీడు కోటను అద్భుతంగా నిర్మిస్తే.. నేడు పల్నాటి ప్రాంత కొండవీటి సింహం ప్రత్తిపాటి దాన్ని పునర్నిర్మించారని అసెంబ్లీ డిప్యూటీ స స్పీకర్ రఘురామకృష్ణరాజు కొనియాడారు. కొండవీడు ఘాట్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు, అనుమతుల సాధనకోసం ప్రత్తిపాటి ఆనాడు పడిన కష్టాన్ని నేడు చెబుతుంటే.. తనకే ఆశ్చర్యమేసిందన్నారు. ఈ ప్రాంతానికి ఇంత విశిష్టత.. ఈ ఉత్సవాలకు ఇంతటి వైభవం వచ్చాయంటే నాడు టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహకారంతో ప్రత్తిపాటి నిర్మించిన ఘాట్ రోడ్డే కారణమని రఘురామ స్పష్టంచేశారు. ఈ ఉత్సవాలపట్ల ప్రజలు చూపిన అదరాభిమానాలు.. తమ నాయకుడు ప్రత్తిపాటిపై వారికున్న అభిమానానికి నిదర్శనంగా నిలిచాయన్నారు. గీతామాధురి తన గాత్రంతో యువతను ఉర్రూతలూగించారని, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బుర పరిచాయన్నారు. కొండవీడు ఫెస్ట్ -2026 వేడుకలు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా నేత్రత్వంలో అధికారయంత్రాంగం అద్భుతంగా నిర్వహించారని రఘురామ కొనియాడారు.

కొండవీడు ఫెస్ట్ - అంతులేని ఆనందాల ఫీస్ట్ : మాజీమంత్రి ప్రత్తిపాటి

రెండ్రోజుల పాటు నిర్వహించిన కొండవీడు ఉత్సవాలు ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, వచ్చే ఏడాది ఉత్సవాల్లో ఇంతకు రెట్టింపు ఆనందం, ఉత్సాహం అందిస్తామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. కొండవీడు ఫెస్ట్ .. పర్యాటకులకు అంతులేని ఆనందాల ఫీస్ట్ అందించిందన్నారు. ఉత్సవాలను ఇంతటి ఘనంగా నిర్వహించి, ప్రతి ఒక్కరి సంతోషానికి కారకులైన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర ప్రధానాధికారులు. నిర్వాహకులకు, కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీవిద్యార్థులు, యువతకు, సినీ సంగీత కళాకారులకు, పటిష్టమైన బందోబస్త్ తో ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసిన పోలీస్ వారికి ప్రత్తిపాటి సభాముఖంగా ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియచేశారు.

**పల్నాటి ప్రాంత చరిత్ర సంరక్షణలో ప్రత్తిపాటి మేటిగా నిలిచారు : ఎమ్మెల్యే జూలకంటి**

పల్నాడంటేనే ఘనచరిత్రని, పల్నాటి యుద్ధం ఒక మినీ మహాభారతమని, అంతటి ఘన చరిత్ర కలిగిన ప్రాంతవాసులమైన మనందరం మన చరిత్రను సంరంక్షించుకోకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతామని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు. మనదైన చరిత్ర సంరక్షణలో మాజీమంత్రి ప్రత్తిపాటి...తనకు తానే మేటిగా నిలిచారని, ఈ ప్రాంత నాయకులకే ఆదర్శంగా నిలిచారని జూలకంటి ప్రశంసించారు. కొండవీడు ఖ్యాతి ఉన్నంతవరకు..ప్రత్తిపాటి ఆధ్వర్యంలో కొనసాగిన ఈ ఉత్సవాలు ప్రజల మదిలో నిలిచిపోతాయన్నారు. భవిష్యత్ లో మన ప్రాంతంలో బుద్ధ భగవానుడు నడయాడిన నేల అయిన నాగార్జున సాగర్ చరిత్ర. పల్నాటి ప్రాంత వైభవాన్ని దశదిశలా వ్యాపింపచేసేం దుకు కూటమి ప్రభుత్వం సహకరించాలన్నారు.

**కొండవీడు ఘాట్ రోడ్డు నిర్మాణం కోసం ప్రత్తిపాటి ఎంతో కష్టపడ్డారు: హిమాంశు శుక్లా ( నెల్లూరు జిల్లా కలెక్టర్)**

2016లో తొలిసారి ఇక్కడకు వచ్చామని, నాడు మంత్రిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తితో ఈ కొండపైకి నడిచి వచ్చామని, అప్పటికీ..ఇప్పటికీ ఇక్కడ చేసిన అభివృద్ధి చూస్తుంటే ఎంతో ఆశ్చర్యం కలిగిందని నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాంశు శుక్లా తెలియచేశారు. ఆనాడు మంత్రిగా ఉన్న ప్రత్తిపాటి.. కొండవీడుకోటపైకి ఘాట్ రోడ్డు నిర్మించడంకోసం సంబంధిత శాఖలన్నింటిని సంప్రదించి, అధికారులందరి చుట్టూ తిరిగి, ఎట్టకేలకు నాటి..నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనుకున్నది సాధించారని హిమాంశు శుక్లా నాటి సంఘటనలు వివరించారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడంలో తనకు తానే సాటి అని ప్రత్తిపాటి నిరూపించుకున్నారన్నారు. ఆనాడు ఆయన కృషి వల్లే నేడు ఈ ఉత్సవాలను ఇంత సంతోషంగా జరుపుకున్నట్టు చెప్పారు.

**అంబరాన్నంటిన ముగింపు వేడుకలు..**

గాయని గీతామాధురి స్వరం.. చిన్నారుల నృత్యప్రదర్శనలకు పాదం కలిపిన మంత్రి, ప్రజాప్రతినిధులు..అధికారులు. బాలయ్య పాటకు స్టెప్పులేసి యువతను ఉర్రూతలూగించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ జనాలు భారీగా తరలిరావడంతో నిలిచిపోయిన ట్రాఫిక్ ను స్వయంగా క్లియర్ చేసిన ప్రత్తిపాటి.. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ కొండవీడు ఉత్సవాలు ముగింపు వేడుకలు అంబరాన్నంటాయి. కొండపైన ఉన్నామా.. లేక మరేదైనా లోకంలో ఉన్నామా అనిపించేంతలా రంగురంగుల విద్యుత్ దీపకాంతులు.. చిన్నారుల నృత్యప్రదర్శనలు.. గీతామాధురి గానకచేరి, కాంతారా ప్రదర్శన వంటివి పర్యాటకుల్ని అమితంగా ఆకర్షించాయి. కూర్చున్నచోటి నుంచి లేవకుండా సందర్శకులు సాంస్కృతిక ప్రదర్శనల వీక్షణలో మునిగిపోయారు. కొండవీడు ఉత్సవాల ముగింపు వేడుకలకు తరలివచ్చిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి, జూలకంటి, పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా, నెల్లూరు కలెక్టర్ హిమాంశ్ శుక్లా (కృతికా శుక్లా భర్త)లు, ప్రధానాధికారులు కూడా పర్యాటకులతో కలిసి ఉల్లాసంగా గడిపారు. క్షణం తీరికలేని పరిస్థితులున్నప్పటికీ అక్కడి ఆనందోత్సాహాల వాతావరణం చూశాక..వారు తమ పాదం కదపకుండా ఉండలేకపోయారు. ఆదివారం అర్థరాత్రి వరకు అట్టహాసంగా సాగిన వేడుకలు, చిన్నారులు..యువత కేరింతలతో ముగింపు సంబరాలు మిన్నంటాయి. ఏదైనా దేశంలో కొత్త సంవత్సర వేడుకల్లో ఉన్నామా అనిపించేంతలా నిర్వాహకులు చివరిలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ షో ప్రజల్ని విశేషంగా ఆకట్టుకుంది. డాన్సర్లతో కలిసి హీరో నందమూరి బాలయ్య సింహమటి చిన్నోడే గీతానికి స్టెప్పులు వేసిన రఘురామ, ఎమ్మెల్యే జూలకంటి.. ఉత్సవాలకు విచ్చేసిన ప్రజలు, పర్యాటకుల్ని ఉత్సాహపరిచి, వారితో కేరింతలు కొట్టించారు. సినీగాయని గీతామాధురి గాత్రానికి అనుగుణంగా పాదం, పెదవులు కదుపుతూ రఘురామ ఉల్లాసంగా కనిపించారు. ముగింపు వేడుకల వేదికపైనే కలెక్టర్లు హిమాంశు శుక్లా, కృతికా శుక్లా దంపతులకు మంత్రి, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యేలు, అధికారులు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. వేడుకలకు తరలివచ్చిన అశేష జనసందోహంతో కొండపైనుంచి దిగువకు, దిగువ నుంచి కొండపైకి వెళ్లే వాహనాలతో ఒకదశలో ట్రాఫిక్ స్తంభించింది. పోలీస్ శాఖ చర్యలకు తమవంతుగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేశారు. అదే సమయంలో కొండపైనుంచి కిందకు వస్తున్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ తన కారులో నుంచి దిగి, ఎమ్మెల్యేతో కలిసి ట్రాఫిక్ తొలగింపులో పాల్గొన్నారు. వాహనాలు కదిలి వెళ్లిన అనంతరం ప్రత్తిపాటి.. కృష్ణ తేజతో మాట్లాడి, ఆయనకు వీడ్కోలు పలికారు.

## బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థుల ఔదార్యం

అనారోగ్య భాదితునికి 5500 ఆర్థిక సహాయం

ఎర్రగొండపాలెం బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న ఎర్రగొండపాలెం కు చెందిన శాంతి నాయక్ అనే వ్యక్తికి 5500 సహాయం అందజేశారు.



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం కు చెందిన శాంతి నాయక్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ప్రశాంత్ నాయక్ మిత్రులు ఎర్రగొండపాలెం బ్రిలియంట్ హైస్కూలు యాజమాన్యం కు తెలియజేసి కొంత ఆర్థక సహాయం చేయమని కోరారు.అనారోగ్యంతో బాధపడుతున్న ప్రశాంత్ నాయక్ కుటుంబ ఆర్థిక పరిస్థితి, ఉపాధ్యాయులు ద్వారా తెలుసుకున్న విద్యార్థులు ప్రార్థించే పెదవులు కన్న సహాయం చేసే చేతులు మిన్న అనే మదర్ థెరిసా మాటలు స్ఫూర్తిగా తీసుకుని ఉపాధ్యాయులు తో పాటు తాము కూడ 5వేల 500 రూపాయలు వసూలు చేసి బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప చేతులు మీదుగా శాంతి నాయక్ అతని భార్యకు సోమవారం అందజేశారు..చదువుకునే విద్యార్థులు గొప్ప మనసుతో మానవత్వం చూపారు. కరస్పాండెంట్ కుల్లాయప్ప ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.శాంతి నాయక్ తనకు అందిన సహాయం కు బ్రిలియంట్ హైస్కూలు యాజమాన్యం, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిజేశారు..కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూలు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణాలు కాపాడే శక్తి రక్తానికి ఉంది.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం.



**జి.మడుగుల ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపిడిఓ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో సోమవారం రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మొత్తం 46 మంది రక్తదానం కోసం ముందుకు రాగా, వైద్య పరీక్షల అనంతరం 39 మంది విజయవంతంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని, అత్యవసర పరిస్థితుల్లో అనేకమంది ప్రాణాలను కాపాడే శక్తి రక్తదానానికి ఉందని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు తప్పనిసరిగా రక్తదానం చేయాలన్నారు. ఎంపిడిఓ డేవిడ్ రాజు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని నిర్వహించామని, ప్రజలు బాధ్యతగా స్పందించి పాల్గొనడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రక్తదాన శిబిరం ప్రశాంత వాతావరణంలో, వైద్యుల పర్యవేక్షణలో ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పలరాజు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్, ఎంఈవో బాబురావు, పలు శాఖల అధికారులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని రక్తదాతలను అభినందించారు.

## రాష్ట్ర హజ్ కమిటి చైర్మన్ షేక్ హుస్సేన్ బాషాకు సన్మానం.

వై పాలెం ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్



**యర్రగొండపాలెం,ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాడు ఒంగోలు పట్టణం హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హస్సేన్ భాషను ఎర్రగొండపాలెం నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషనర్ డైరెక్టర్ కపిల్ భాష,రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి పటాన్ హనీఫ్,రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మోమిన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దర్శనం ఏర్పాట్లు

**శ్రీశైలం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలు ఏర్పాట్లను చేయడం జరిగింది. ముఖ్యంగా భక్తులందరికీ కూడా సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు భక్తులందరు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతోంది.జ్యోతిర్ముడి ధరించిన శివదీక్షా భక్తులకు మాత్రం ఉత్సవాలలో అయిదురోజుల పాటు అనగా 08.02.2026 నుండి 12.02.2026 వరకు నిర్ణీత వేళలలో శ్రీ స్వామివారి స్పర్శ దర్శనమునకు అవకాశం కల్పించబడింది.సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను ప్రముఖులకు కూడా నిర్ణీత వేళలలో మాత్రమే విరామ దర్శనం కల్పించబడుతోంది.





**క్యూలైన్లు**

భక్తుల సౌకర్యార్థం మొత్తం అయిదు క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఉచితదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా శివదీక్షా భక్తుల ప్రత్యేక క్యూలైన్, వృద్ధులు, దివ్యాంగులకు మరో క్యూలైన్ ఏర్పాటు చేయబడింది. ఉచితదర్శన క్యూలైను రథశాల నుంచి ప్రారంభమవుతుంది. రథశాల వద్ద నుంచి క్యూలైన్లలో ప్రవేశించిన ఉచిత సర్వదర్శనం భక్తులకు క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయ ప్రవేశం కల్పించబడుతుంది. ఈ సర్వదర్శనం భక్తులకు క్యూ కాంప్లెక్స్ నందు వేచి వుండేందుకువీలుగా మొత్తం 20 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. శీఘ్రదర్శనం రుసుము రూ.200/-లు క్యూలైను క్యూకాంప్లెక్సు కుడివైపున క్యాంటిన్ భవనం తొలగించిన చోట నుంచి ప్రారంభమవుతున్నది. అతిశీఘ్రదర్శన క్యూలైన్ రుసుము 500/-లు గతంలో క్యాంపుకోర్టు భవనము గల ప్రదేశం నుండి ప్రారంభమవుతుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లుల క్యూలైన్ ఉమరామాలింగేశ్వరస్వామి ఆలయం ముందు నుంచి ప్రవేశం కల్పించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు, మంచినీరు అందించబడుతున్నాయి. అదేవిధంగా క్యూలైన్లలో కూడా భక్తులకు నిరంతరం మంచినీరు అందించడం జరుగుతున్నది. క్యూలైన్లలో అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేయబడ్డాయి.

**శివదీక్షా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు**

శివదీక్షా భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేయబడ్డాయి. శివదీక్షాభక్తులు దర్శనానికి వేచివుండేందుకు వీలుగా చంద్రవతి కల్యాణమండపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ కల్యాణమండపంలో మొత్తం 4 కంపార్టుమెంట్లు ఆయా ఏర్పాటు చేయబడ్డాయి. దర్శనానికి వేచివుండే శివదీక్షా భక్తులకు నిరంతరం అల్పాహారం, మంచినీరు అందజేయబడుతున్నాయి. అల్పాహార అందజేతలో ఎటువంటి ఆలస్యం లేకుండా ఉండేందుకు చంద్రవతి కల్యాణమండపం వద్దనే అల్పాహార వంటకాలు చేయడం జరుగుతోంది. శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్‌లి శివదీక్షా భక్తుల దర్శనానికి కూడా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయడం జరిగింది. చంద్రవతి కల్యాణమండపం నుంచి ఈ క్యూలైన్ ప్రారంభమవుతున్నది. దీక్షాభక్తులను ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనానికి విడతల వారీగా, నిర్ధిష్ట సమయాలలో దర్శనానికి అనుమతించడం జరుగుతోంది. క్యూలైన్లను పరిశీలించిన కార్యనిర్వహణాధికారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పలు క్యూలైన్లను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. అదేవిధంగా చంద్రవతి కల్యాణమండపాన్ని కూడా వారు ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులందరు కూడా దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ శ్రీస్వామిఅమ్మవార్లను ప్రశాంతగా దర్శించుకోవాలన్నారు. భక్తులరద్దీ అధికంగా ఉంటోందని భక్తులందరు సంయమనంతో పాటించాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎపట్పికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కార్యనిర్వహణాధికారివారు పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషిస్తూ దేవస్థానం చేస్తున్న ఏర్పాట్లపై చర్చిస్తున్నారు. శ్రీశైలదేవస్థానం ఈవో,యం శ్రీనివాసరావు తెలిపారు,,

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను వేధింపులు గురి వారిపై కేసు నమోదు చేయాలి , పులి ప్రసాద్



**జగ్గంపేట, ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోస్టల్ డిపార్ట్మెంట్‌లో మెయిల్ ఓవర్సీర్ ఎ స్వామి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను కావాలనే వేధిస్తూ తప్పుడు అభియోగాల్లో ఇరికించి సస్పెండ్ చేయిస్తున్నాడని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్ పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ నవీన్ కుమార్ కి వినతిపత్రం అందించారు అనంతరం పులి ప్రసాద్ మాట్లాడుతూ. ఎ స్వామి అనే అతను పెద్దాపురం డివిజన్ లో మెయిల్ ఓవర్సీర్ గా పనిచేస్తూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను అనేక విధాలుగా వివక్షత ఇబ్బందులు గురి చేస్తున్నాడు అతనిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని కోరినారు ఆ అధికారి భార్య కూడా అదే సబ్ డివిజన్‌లో బి పి ఎం గా విధులు నిర్వహిస్తూ ప్రతిరోజూ ఫేషియల్ అటెండెన్స్ సరిగా నమోదు చేయకుండా తరచూ గైర్హాజరవుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. మర్రిపాలెం బ్రాంచ్ పోస్టాఫీస్ బి పి ఎం చీడిపాలెం బ్రాంచ్ ఆఫీస్ పనిని కూడా నిర్వహిస్తూ, రెండు బ్రాంచ్‌లలో లావాదేవీలు లేకపోయినా జీతాలు చూపించి, ఆ బి పి ఎం మరియు మెయిల్ ఓవర్సీర్ కలిసి జీతాన్ని పంచుకుంటున్నారని ఆరోపించారు. అలాగే కె. యెర్రగొండ బి పి ఎం పి.వి. కర్రా బ్రాంచ్ ఆఫీస్ పనిని నిర్వహిస్తూ అక్కడ కూడా లావాదేవీలు లేకపోయినా జీతాలు తీసుకుని బి పి ఎం మరియు మెయిల్ ఓవర్సీర్ కలిసి పంచుకుంటున్నారని తెలిపారు. ఇదే క్రమంలో మెయిల్ ఓవర్సీర్‌కు సన్నిహితుడైన టి. చిన్న నాగేశ్వరరావును నిబంధనలకు విరుద్ధంగా పెయిడ్ సబ్‌స్టిట్యూట్‌గా నియమించి, సామర్లకోట మరియు పెద్దాపురం సబ్ డివిజన్‌లలో అతను అక్రమంగా పనిచేసినట్లు తెలిపారు. మూడేళ్ల విధుల కాలం పూర్తయినా కూడా నిబంధనల ప్రకారం బదిలీ కాకుండా అదే పెద్దాపురం సబ్ డివిజన్‌లో కొనసాగుతూ అధికారులపై ప్రభావం చూపి తనకు అనుకూలంగా వ్యవహరించుకుంటున్నారని ఆరోపించారు.ఇదే విధంగా అకస్మాత్తు తనిఖీలను అడ్డుకోవడం, అక్రమ నియామకాలు కొనసాగించడం వంటి అంశాలన్నీ శాఖా నియమాలకు విరుద్ధమని తెలిపారు.ఈ అన్ని అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు ప్రజలు సహకరించాలి

గంగపాలెం పంచాయతీ కార్యదర్శి కె.శివలింగమ్మ



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేపట్టిందని గంగపాలెం పంచాయతీ కార్యదర్శి కె.శివలింగమ్మ అన్నారు.సోమవారం గంగపాలెం పంచాయతీలో సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సభ్యుల వివరాలు, ఉపాధి, నివాసస్థితి, ప్రభుత్వ పథకాలకు అర్హత వంటి సమగ్ర సమాచారాన్ని యాప్లో నమోదు చేసి ఒకే డేటాబేస్ లో పొందుపరచడం ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుత సర్వే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది సర్వే సమయంలో ఇంటివారు అందుబాటులో ఉండి ఒక్కో ఇంటి వద్ద పూర్తి వివరాలు నమోదు చేయడానికి సహకరించాలని కోరారు. శరవేగంగా సర్వే చేపడుతున్నట్లు చెప్పారు.ప్రతి ఉద్యోగి సర్వేకు ఇంటికి వెళ్లినప్పుడు సర్వే ప్రాముఖ్యత గురించి ముందుగా తెలియజేయాలన్నారు. ప్రజలంతా సర్వేకు సహకరించి తప్పనిసరిగా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కొయ్యూరు విద్యార్థులు రెస్లింగ్ పోటీలో జాతీయ స్థాయికి ఎంపిక

అభినందించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పిడి నూకరాజు



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అమేచూర్ రీజనింగ్ చిత్తూరులో జరిగిన అండర్20,17,15, బాల బాలికల పోటీల్లో విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 5 నుండి 8 వ తేదీ వరకు జరిగిన రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో కొయ్యూరు ఐటిడిఏ రెజ్లింగ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు ఐటీడీఏ రెజ్లింగ్ అకాడమీలో విద్యార్థి విద్యార్థినులు అండర్ 20,17,15, బాల బాలికలు రాష్ట్రస్థాయిలో ఛాంపియన్షిప్ సాధించారు. వచ్చే నెలలో జరిగే పోటీలకు నేషనల్ పోటీలకు ఈ రెజ్లింగ్ అకాడమీ నుండి 19 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనున్నట్లు నిర్వాహకులు వ్యాయామ ఉపాధ్యాయులు అంబటి నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతం నుండి నేషనల్ స్థాయికి రెజ్లింగ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.

అఖండ భూమి

మంగళవారం 10-02-2026

# ఆర్థిక అవగాహనతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

**ఎల్‌డీఎం సీహెచ్ఎస్‌వి ప్రసాద్,**

**కాకినాడ జిల్లాలో ఘనంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ప్రారంభం**



**శంఖవరం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ప్రజల్లో ఆర్థిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ ( ఆర్.బి.ఐ ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సోమవారం కాకినాడలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆర్థిక అవగాహనపై రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఎల్‌డీఎం కార్యాలయంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) సీహెచ్ఎస్‌వి ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ సునీత పృష్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎల్‌డీఎం సీహెచ్ఎస్‌వి ప్రసాద్, నేటి డిజిటల్ యుగంలో ప్రతి పౌరుడికి ఆర్థిక అక్షరాస్యత అత్యంత అవసరమని అన్నారు. ఆదాయం, పొదుపు, పెట్టుబడులు, రుణాలు వంటి అంశాల్లో సరైన నిర్ణయాలు తీసుకున్నప్పుడే వ్యక్తిగతంగా మరియు సమాజంగా ఆర్థిక స్థిరత్వాన్ని సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవడం, పొదుపు అలవాట్లను పెంపొందించుకోవడం ప్రతి కుటుంబానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. అలాగే డిజిటల్ లావాదేవీల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, పాస్‌వర్డ్స్ రహస్యంగా ఉంచుకోవడం, అనుమానాస్పద కాల్స్, లింక్స్‌కు స్పందించకూడదనే అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన అవసరమని అన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ రీజినల్ హెడ్ సునీత పృష్టి మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు సహా అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, బీమా పథకాలు, పెన్షన్ స్కీములు, డిజిటల్ ఆర్థిక భద్రతపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు, స్వయం సహాయక సంఘాలు, యువత ఆర్థికంగా బలోపేతం కావాలంటే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆమె పేర్కొన్నారు. ఈ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనను పెంపొందించడం, ఆర్థిక మోసాలను నివారించడం, డిజిటల్ లావాదేవీల్లో భద్రతపై చైతన్యం తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఎఫ్ఎల్‌సీసీ, సీఎఫ్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 50 ఏళ్ల పరిచయం - 66 ఏళ్ల వయసులో ఉరకలెత్తిన ఉత్సాహం

**50 సంవత్సరాల గోల్డెన్ నియర్ సంబరాలుఅలరించిన 6వ ఆత్మీయ సమావే శం.**






**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శ్రీ సాయి బాలాజీ కళ్యాణ మండపం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం తో అలా రాసింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974- 75, 1975- 76 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఒకప్పటి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పదో తరగతితో సుమారు 50 సంవత్సరాల వారి పరిచయం మరింత పటిష్టం చేసుకుంటూ గత ఐదు ఏళ్ళుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆరో ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం హుషారుగా సాగింది. ఆర్గనైజింగ్ కమిటీ అడపా వెంకట్రావు, కుంచే సీతారామయ్య, కంటే ఉదయ భాస్కర్ చౌదరి, నేలకంటి భగీరథి మానేపల్లి వీరేశ్వర రావు, బొండ వీరసత్య, కొత్తపల్లి గోపాలకృష్ణ, బొండ రంగారావు సారథ్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత ప్రార్థన గీతం తో మొదలై వందేమాతరం ఆలపించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరింతలతో పాటు కుటుంబ పరిస్థితులను అవగాహన చేసుకున్నారు. గత సంవత్సరం నుండి స్వర్గస్తులైన మిత్రులకు నివాళి అర్పించారు. ప్రతి ఏటా వరసగా నిర్వహిస్తున్న తమ ఆత్మీయ కలయిక మరికొన్ని సంవత్సరాలు సాగాలని ఆకాంక్షించారు. ఒకప్పటి మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేలా ప్రత్యేక ఆకర్షణ గారి నిలిచిన బహుముఖ ప్రజ్ఞాశాలి వై వెంకట్రావు ప్రత్యేక కార్యక్రమం అందరినీ అలరించింది. ఆయన ఆలపించిన మధుర గీతాలు అలరించాయి. జాతీయ గీతం తో ముగిసిన ఈ ఆత్మీయ సమావేశం మిత్రులంతా తమ కుటుంబాలు తో సహా హాజరు కావడం విశేషం. తమతో పాటు తమ కుటుంబాల మధ్య స్నేహం భవిష్యత్ తరంలో నిలవాలని భాసలు చేసుకున్నారు. వారి పిల్లలు, మనవలను సైతం ప్రతి ఒక్కరూ పరిచయం చేసుకుంటూ వసుదైక కుటుంబం గా నిలవాలని ఆకాంక్షించారు. ప్రధాన నిర్వహకుడు అడపా వెంకట్రావు, ప్రముఖ ఆర్టిస్ట్ వై వెంకట్రావును సమావేశంలో సత్కరించారు.

# ఉపాధి హామీ పథకంలో పాత చట్టాన్ని కొనసాగించాలి

**యర్రగొండపాలెం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి కూలీలకు నష్టం చేసే విబి జి-రామ్-జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సర్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి 8 వరకు సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమైక్య ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రచారం ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలన్నారు. ఉపాధి హామీని వ్యవసాయంతో పాటు ఇతర రంగాలకు అనుసంధానం చేయరాదు. కుటుంబ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలన్నారు. పని అడిగిన వారికి 200 రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. రోజు కూలి 700/- రూపాయలు ఇవ్వాలన్నారు. వేతనాల చెల్లింపులు అలస్యం అయితే వడ్డీతో చెల్లించాలన్నారు. ప్రతి గ్రూపుకు పని కల్పించాలన్నారు. పని కల్పించకపోతే ఉపాధి భృతిగా సంవత్సరంలో ప్రతి కూలీకి రూ.12 వేలు అందించాలన్నారు. ఉపాధి హామీలో యంత్రాలను, కాంట్రాక్టర్లను నిషేధించాలన్నారు. 100 రోజులు పని పూర్తిచేసుకున్న ప్రతి ఉపాధి కూలీకి పథకంలో చూపెట్టిన విధంగా పనిముట్లు ఇవ్వాలన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలన్నారు. మేట్ల వ్యవస్థ తీసుకువచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు 5 రూపాయలు పారితోషికం ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న పాత బకాయిలు తక్షణం విడుదల చేయాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్రేషియా ఇవ్వాలన్నారు. వడదెబ్బపాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించి కోలుకునే వరకు ఉపాధి వేతనాలు అందించాలన్నారు. ఉపాధి హామీలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ ఏర్పాటుచేసి, పథకం అమలుకు



కృషిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులను చేర్చాలన్నారు. ఆయన వెంట సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా

# వైయస్సార్ కాంగ్రెస్... సున్నంపాడులో మానవీయ సహాయం





**రంపచోడవరం నియోజకవర్గం, ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా, రంపచోడవరంనియోజకవర్గం, మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ పరిధిలోని రామన్నవలస గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం ఒక కుటుంబాన్ని తీవ్రంగా కుదిపేసింది. గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుంద్రు బంగారయ్య నివాసం ఈ ప్రమాదంలో పూర్తిగా దగ్ధమై, కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషాద ఘటన తెలుసుకున్న రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు స్వయంగా గ్రామానికి చేరుకున్నారు. అగ్ని ప్రమాదంతో సర్వస్వం కోల్పోయిన కుటుంబాన్ని ఓదార్చి, తక్షణ అవసరాలను గుర్తించి సహాయ చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు, బియ్యం, వంట సామాగ్రి, ఇంటి వినియోగానికి అవసరమైన సామాగ్రితో పాటు, ఇంటి పైకప్పు కోసం రేకులు అందజేశారు. అదనంగా ఆర్థిక సహాయం కూడా అందించి, ఈ కష్టకాలంలో పార్టీ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు వంటి అకస్మాత్తు సంఘటనలు పేద కుటుంబాల జీవనాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలకు అతీతంగా మానవీయంగా స్పందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. బాధిత కుటుంబం మళ్లీ సాధారణ జీవన స్థితికి చేరుకునే వరకు తాము సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ సార్ల లలిత కుమారి, వైస్ ఎంపీపీ లక్కకొండ రవికుమార్, ఎంపీటీసీ మడకం అనిల్, చదల కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గంగరాజు, ఆర్టీఐ సంఘం అధ్యక్షుడు గొర్ల అనిల్ కుమార్, మండల యువజన నాయకుడు సునీల్, మండల బూత్ కన్వీనర్ సుబ్బారెడ్డి, బన్ను, దూడ స్మిత్, వలల అబ్బులు, చదల అరుణ, మడి రమణ, శంకరమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో చోటుచేసుకున్న ఈ అగ్ని ప్రమాద ఘటన పట్ల స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ స్థాయిలో కూడా బాధిత కుటుంబానికి అదనపు సహాయం అందించాలని కోరుతున్నారు. ఈ సంఘటన గ్రామాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన, భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# గురబంద శివాలయ ఉత్సవాలకు లక్ష రూపాయల విరాళం

**మహాశివరాత్రి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి -- రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి**

**రంపచోడవరం నియోజకవర్గం, ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని వై. రామవరం మండలం గురబంద గ్రామం యార్లగడ్డ నివాసులు నిర్వహిస్తున్న శివాలయ వార్షికోత్సవాలు, మహాశివరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ విరాళం ద్వారా శివాలయ అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణకు మరింత బలం చేకూరిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివభక్తులందరికీ, ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శివాలయ అభివృద్ధి కోసం, సంప్రదాయ ఉత్సవాల నిర్వహణ కోసం తన సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. గిరిజనుల విశ్వాసాలు, ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలను తాను ఎల్లప్పుడూ గౌరవిస్తానని తెలిపారు. వాటి పరిరక్షణ కోసం రాష్ట్ర ఎస్టీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలు, సంప్రదాయ పండుగలు సమాజ ఐక్యతకు, ఆధ్యాత్మిక భావనకు బలమైన పునాది అని ఆయన అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలకు సమీప గ్రామాలతో పాటు దూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ సరఫరా, ప్రాథమిక వైద్య సదుపాయాలు, పారిశుధ్య ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండేలా ఉత్సవ కమిటీ ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు, ఉత్సవ కమిటీ సమన్వయంతో పనిచేయాలని కోరారు. రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రతకు అవసరమైన చర్యలు కూడా చేపట్టాలని సూచించారు. ప్రతి శివభక్తుడికి క్రమబద్ధంగా, సౌకర్యవంతంగా, శాంతియుత వాతావరణంలో దైవ దర్శనం కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్సవ కమిటీకి సూచించారు. ఈ ఉత్సవాలు గిరిజన ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ అందించిన విరాళంతో పాటు ఇచ్చిన సూచనలు ఉత్సవాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడతాయని గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గురబంద శివాలయ మహాశివరాత్రి ఉత్సవాలు ఈసారి మరింత ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.



# నూతన తహసిల్దార్ ను సన్మానించిన సిపిఐ నేతలు

**వివిధ సమస్యలపై వినత పత్రం అందజేత**

**అల్లూరి జిల్లా సిపిఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ**



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** మండలంలో నూతనంగా విధుల్లోకి చేరిన తాసిల్దార్ పి మురళి బాబును భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ముందుగా తాసిల్దార్ మురళి బాబును దుస్సాల్వతో సత్కరించి బొక్కటను అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మండలంలో ఉన్న వివిధ సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు ముఖ్యంగా మన్యంలో డోలి మూతలు లేని రహదారులు నిర్మించాలని మంచినీరు సాగునీరు కల్పించాలని అలాగే వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. మండలంలో సుదూర గ్రామాల నుండి తాసిల్దార్ కార్యాలయానికి వివిధ పనులపై గిరిజనులు వస్తుంటారని వారి యొక్క పనులు ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి వారిని పంపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ధన్యము రాజు కనకరాజు, వియ్యపు నానాజీ తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

**ఈ వారం దాత స్వర్గీయ గారి కంచర్ల సుందర రామ్మూర్తి, సీతారత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కంచర్ల బ్రదర్స్ ఆర్థిక సహాయంతో**





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత జగ్గంపేట మండలం మల్లి శాల గ్రామానికి చెందిన స్వర్గీయ కంచర్ల రామ్మూర్తి సీతారత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కంచర్ల వీర కుమారస్వామి, వీరభద్రరావు, శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ధాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం కంచర్ల రామ్మూర్తి సీతారత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కంచర్ల బ్రదర్స్ ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని తొందరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులుజీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, దేవరపల్లిమూర్తి, మల్లిశాల సర్వసిద్ధి నూకరత్న లక్ష్మణరావు, శిరసాని సింగర రావు, పల్లికొండ భద్రం, అన్నవరం రిటైర్డ్ పి ఆర్ ఓ తులా రాము,దాపర్తిసీతారామయ్య, వేములకొండ జోగారావు, పీలమహేష్, నలమాటి ఆనంద్, బద్ది సురేష్, నశీ ర్ల చిరంజీవి, కోదూరి రమేష్, బందారు నాని తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల, డాక్టర్ చల్లా.





**ఆలమూరు, ఫిబ్రవరి 9(అఖండ భూమి న్యూస్):** మండపేట నియోజకవర్గ వైయస్సార్ సిపి కో ఆర్డినేటర్,వైయస్సార్ సిపి పిఏసి సభ్యుడు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోదరుడు తోట సత్యనారాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను వెంకటాయపాలెంలోని ఆయన స్వగృహాని వెళ్ళి పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించా రు.సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను పరామర్శించిన వారిలో ఆలమూరు మండల వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవాని సాయిబాబా,షరీఫ్, పంచాయితీ బోర్డు వార్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య, ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీపతి వీర్రాజు, నార్గాని వీరబాబు,నార్గాని సెంథిల్ కుమార్, వైసిపి నాయకులు కోలా నాని, నాయుడు ప్రసాద్, రావాడ నాగబాబు, వెత్సా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన సిపిఐ నేతలు

**వివిధ సమస్యలపై వినత పత్రం అందజేత**

**అల్లూరి జిల్లా సిపిఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ**



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** మండలంలో నూతనంగా విధుల్లోకి చేరిన తాసిల్దార్ పి మురళి బాబును భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ముందుగా తాసిల్దార్ మురళి బాబును దుస్సాల్వతో సత్కరించి బొక్కటను అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మండలంలో ఉన్న వివిధ సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు ముఖ్యంగా మన్యంలో డోలి మూతలు లేని రహదారులు నిర్మించాలని మంచినీరు సాగునీరు కల్పించాలని అలాగే వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. మండలంలో సుదూర గ్రామాల నుండి తాసిల్దార్ కార్యాలయానికి వివిధ పనులపై గిరిజనులు వస్తుంటారని వారి యొక్క పనులు ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి వారిని పంపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ధన్యము రాజు కనకరాజు, వియ్యపు నానాజీ తదితరులు పాల్గొన్నారు

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం....



**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం వెంగళంపల్లి చెరువు సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది,చెరువు గట్టు పై మృతదేహం ను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగ,మృతుడు 60 ఏళ్ళ వయసుగల వ్యక్తి గా గుర్తించి కేసు నమోదు చేసుకొని వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

# కోతులు వలన రైతు లు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించండి

మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్

గంప సత్యనారాయణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పలు గ్రామపంచాయతీలలో కోతులు వలన రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్ గంప సత్యనారాయణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామికి తెలియజేస్తూ వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతవరం మండలంలో గల రైతులు పంట భూములలో దూర ప్రాంతాల నుండి కోతులను తీసుకొని వచ్చి విడిచి పెట్టడం వల్ల ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి ఆయనకి వివరిస్తూ పలు గ్రామాలలో ఉన్న పాత జీడి తోటలో మరియు ఇతర ఆరుతడి పంటలు కూరగాయ పంటలను పూర్తిగా పాడుచేసి రైతులకు నష్టం కలిగే విధంగా చేస్తున్నందున రైతులు వ్యవసాయం చేయడానికి ఇబ్బంది గురవుతున్నారు గ్రామాలలో కోతులు నిత్యం ప్రజలతో మమేకమై ఉండటం వల్ల వృద్ధులు పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు స్థానిక ప్రజలు జీవనంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతోంది ప్రజలకు భద్రతతో పాటు రైతులు జీవనోపాధి కూడా ప్రమాదంగా మారింది దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి మా ప్రాంత ప్రజలకు రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు ఈ విషయాన్ని మీ ద్వారా రాష్ట్ర అటవీశాఖ అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి తగ్గిన చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు

# జనాలగూడెం గ్రామం బాధితుల కుటుంబాలకు అండగా..!! పి.వి.రావు.మాల

మహానాడు.తాలూకా కమిటీ భరోసా..!!

అధ్యక్షులు.. డాక్టర్.డి.వెంకటేష్.ఆధ్వర్యంలో..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** పి.వి.రావు,మాల మహానాడు,నందికొట్కూరు తాలూకా కమిటీ.అధ్యక్షులు డాక్టర్.డి.వెంకటేష్ మాట్లాడుతూ గత నెలలో అగ్రవర్ణాల కుట్రలో భాగంగా అక్రమంగా దళితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది.అని జనాలగూడెం గ్రామం బాధితుల కుటుంబాలకు పి.వి.రావు.మాల మహానాడు కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా బాధితుల కుటుంబాలకు న్యాయపరంగా కూడా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.జనాలగూడెం గ్రామం బాధితుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం అని అన్నారు.అనంతరం జనాల గూడెం గ్రామం బాధితుల కుటుంబాలకు కొంతమంది దాతల సహకారంతో నిత్యవసర వస్తువులు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాములపాడు మండలం మాల మహానాడు నాయకులు కలబండి.అబ్రహం,కలబండి.చిన్నఅంకన్న కలబండి.నాగరాజు,మిడుతూర్ మండలం మాల మహానాడు నాయకులు దేవ.నాగరాజు జూపాడు బంగ్లా మండలం మాల మహానాడు నాయకులు మాధవరం.రంగస్వామి,పి.రంగయ్య,కొత్తపల్లి మండలం మాల మహానాడు నాయకులు మల్రెడ్డి.రవికుమార్,మధు,అరే.రాజు,తదితరులు పాల్గొన్నారు.

# బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం...!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** 80 బన్నూరు గ్రామంలో డోలు.సంజన్న మరణించిన విషయం తెలుసుకున్న నూనెపల్లె.ఎల్లారెడ్డి వైయస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి.సిధార్థ రెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్నికి 5000/-రూపాయలు ఆర్థిక సాయం చేశారు.అలాగే తన కుటుంబానికి బైరెడ్డి.సిధార్థ రెడ్డి యువసేన ఎల్లప్పుడు అండగా ఉంటుంది.అని ఎల్లారెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో నూనెపల్లె.నాగిరెడ్డి,నూనెపల్లె.రమణారెడ్డి,తెలుగు సాంబ,అంజి,రాజేష్,శ్రీను,బాలు,తెలుగు శ్రీను,వెడ్డ్.శంకర్,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నందికొట్కూరు పట్టణం పారిశుధ్యంపై మునిసిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి...!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో పారిశుధ్యం,తాగునీటి సదుపాయాలపై మునిసిపల్ కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి సోమవారం వార్డులలో పర్యటించారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త,మురుగునీటి నిల్వలు,డ్రైనేజీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొన్ని ప్రాంతాల్లో మురుగు కాల్వల్లో చెత్త పేరుకుపోవడంతో నీటి ప్రవాహం ఆగిపోయిన పరిస్థితిని గమనించిన కమిషనర్,జే.సీ.బీ సహాయంతో చెత్తను తొలగింపజేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను శుభ్రంగా ఉంచాలని,చెత్తను కాల్వల్లో వేయకుండా ప్రజలు సహకరించాలని సూచించారు.అదేవిధంగా వార్డులలోని పబ్లిక్ వాటర్ ట్యాంకులు,తాగునీటి కుళాయిల పరిస్థితిని కూడా పరిశీలించారు.లీకేజీలు ఉన్న చోట వెంటనే మరమ్మతులు చేయాలని,తాగునీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.ఈ పర్యటనలో భాగంగా స్థానికుల సమస్యలను కూడా విన్న కమిషనర్, పారిశుధ్యం మెరుగుపర్చడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ పర్యటనలో మున్సిపల్ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

# పగిడ్యాల జగనన్న కాలనీలో దొంగతనం కేసు విప్పిన ముచుమర్రి పోలీసులు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** పగిడ్యాల గ్రామంలోని జగనన్న కాలనీలో ఇటీవల చోటుచేసుకున్న దొంగతనం ఘటనను ముచుమర్రి పోలీసులు త్వరితగతిన ఛేదించారు.ఈ ఘటనపై ముచుమర్రి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 10/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ కేసులో నిందితుడిగా చుక్కబొట్ల.ప్రవీణ్ (21)ను గుర్తించినట్లు తెలిపారు.అతడు భాస్కర్ కుమారుడు,స్వగ్రామం హుస్సేనాపురం (ఓర్వకల్ మండలం,కర్నూలు జిల్లా)ప్రస్తుతం పగిడ్యాల మండలం పాలమర్రి గ్రామంలో నివసిస్తున్నట్లు వివరించారు.సోమవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో పగిడ్యాల పరిసర ప్రాంతంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.నిందితుడి వద్ద నుంచి సుమారు 400 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వెల్లడించారు.అనంతరం అతడిని రిమాండ్ నిమిత్తం నందికొట్కూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (జె.ఎఫ్.సి.ఎం) కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.ఈ కేసుకు సంబంధించి మరిన్ని అంశాలు దర్యాప్తులో భాగంగా వెలుగులోకి రానున్నాయని పోలీసులు పేర్కొన్నారు.

# బదిలీపై వెళ్తున్న గుంతకల్ మున్సిపల్ కమిషనర్ కు ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు సన్మానం...



**గుంతకల్లు ప్రతినిధి కసాపురం సురేష్ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** గుంతకల్ పట్టణంలోని 15 నెలలు పట్టణానికి తన ఉద్యోగ బాధ్యతను సుప్రసిద్ధంగా చేశారని ప్రిన్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మి గారు మరియు మున్సిపల్ చైర్మన్ భవాని గారు కొనియాడారు...సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు ఆనందాన్ని, సంతోషాన్ని శాలువా కప్పి పూలమాలలు వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు అలాగే గుంతకల్ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నా వంతు బాధ్యతను నిర్విరామంగా కృషి చేశానని నాకు సహకరించిన మున్సిపల్ ఉద్యోగులు కౌన్సిలర్లు మరియు సచివాలయ సిబ్బంది ప్రత్యేకంగా గుంతకల్లు పట్టణ ప్రజలు సహకరించినందుకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని కమిషనర్ నయీమ్ అహ్మద్ తెలిపారు.

# నడింపాలెం రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం

సీపీఐ,వైసిపి పార్టీల రిలేనిరాహారదీక్షల ఫలితం.

రూ.92 లక్షల తో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.







**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోరాటలతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని నిరూపించాయి సీపీఐ, వైసిపి పార్టీలు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం నడింపాలెం హైవే రోడ్డు మధ్యలో గత నాలుగేళ్లుగా అర్థంతరంగా నిలిపేసిన నడింపాలెం - హైవే రోడ్డు.ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసినట్లుగా అప్పటిలో మాజీ ఎమ్మెల్యే లు గిడ్డి ఈశ్వరి, భాగ్యలక్ష్మి లు శంకుస్థాపన చేశారు. అయితే దీనికి సంబంధించిన నిధులు కేటాయించినప్పటికీ ప్రభుత్వం నుంచి తగిన నిధులు విడుదల కాలేని నేపథ్యంలో అప్పటిలోనే నాయకులు హడావిడీగా పనులు ప్రారంభం చేసేశారు. దీంతో అప్పటిలో ఆ రోడ్డు కాంట్రాక్టర్ పనులు ప్రారంభం చేసినప్పటికీ నిధులు రాలేని కారణంగా చేపట్టలేని పరిస్థితి. దీంతో గత రెండు వారాల క్రితం అసంపూర్తిగా వదిలేచేసిన ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలంటూ సీపీఐ, వైసిపి పార్టీల నేతలు వారం రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు, రాస్తా రోకో లు చేపట్టారు. దీంతో స్పందించిన కలెక్టర్, సంబధిత పిఐయూ శాఖ అధికార్లు అసంపూర్తిగా ఉన్న రోడ్డుపై జిల్లా కలెక్టర్ కు నివేదించిన నేపథ్యంలో ఎట్టకేలకు రూ. 92 లక్షలు నిధులు విడుదల చేసినట్టు తెలిపారు. దీంతో సంబధిత శాఖ పిఐయూ అధికారి సత్య కిరణ్ కు తెలియజేయగా నిధులు మంజూరు కు జిల్లా అధికార్లు ఆమోదం తెలిపారని దీంతో నడింపాలెం - హైవే వరకు ఒక కిలోమీటరు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం చేసినట్టు తెలిపారు.

**రిలేనిరాహారదీక్షల ఫలితమే నడింపాలెం రోడ్డు నిర్మాణం.**

ప్రజా సమస్యలపై పోరాడలే కానీ సాధించలేనిదేమి లేదని నిరూపాపించమని అల్లూరి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, వైసిపి పార్టీ సీనియర్ నేత మండల అధ్యక్షులు బడుగు రమేష్ బాబు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ లు అన్నారు. ఐదేళ్ళ క్రితం నడింపాలెం రోడ్డు కు శంకుస్థాపనలు చేసిన టీడీపీ, వైసిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే లు, అధికార్లు ఈ రోడ్డు పూర్తికి కనీసం పట్టించుకోని పరిస్థితి ఏర్పడి ఆయా గ్రామాల ప్రజలు కనీసం నడిచివెళ్లేందుకు వీల్లేని దుస్థితి నెలకొన్న నేపథ్యంలో సీపీఐ, వైసిపి పార్టీల నాయకులు కార్యకర్తలు పోరాటం, రిలేనిరాహారదీక్షల ఫలితమే ఈ నడింపాలెం రోడ్డు పూర్తికి మోక్షం లభిస్తుందని ఆయా నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

# చిన్నారి గండి పోతవరం రహదారి దుస్థితి గ్రామస్తుల ప్రాణాలకు ముప్పుగా మారిన ప్రధాన మార్గం

రహదారి దుస్థితిపై ఆవేదన





**రంపచోడవరం నియోజకవర్గం, ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరంనియోజకవర్గం,దేవీపట్నం మండలం పరిధిలోని పోతవరం గ్రామం నుంచి చిన్నారి గండి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దుస్థితికి చేరుకుంది. ఈ రహదారి ప్రస్తుతం ప్రయాణానికి పూర్తిగా అనర్హంగా మారి, గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.

**ద్విచక్ర వాహనాలకే కష్టాలు**

రహదారి పూర్తిగా చెడిపోవడంతో ద్విచక్ర వాహనాల ద్వారా ప్రయాణించడమే కష్టంగా మారింది. గుంతలు, మట్టిచేలు, రాళ్లతో నిండిపోయిన రోడ్డు కారణంగా వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.

మూడు కిలోమీటర్ల ప్రయాణానికి గంటల సమయం

చిన్నారి గండి నుంచి పోతవరం గ్రామం దూరం కేవలం మూడు కిలోమీటర్లు మాత్రమే అయినప్పటికీ, రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ప్రయాణానికి అరగంట నుంచి గంట వరకు సమయం పడుతోంది. కొన్ని సందర్భాల్లో ఈ స్వల్ప దూరం దాటేందుకు రెండు గంటల వరకు సమయం వృథా అవుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.

**అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలకు ముప్పు**

అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను, గర్భిణీ మహిళలను ఆసుపత్రులకు తరలించాలంటే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది. సరైన రహదారి లేకపోవడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్సులు కూడా వెళ్లలేని స్థితి ఏర్పడి, ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

**అధికారులకు పలుమార్లు వినతులు**

ఈ సమస్యను ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు చేపట్టకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల సంయుక్త డిమాండ్

చిన్నారి గండి, పోతవరం, పెనికిలపాడు గ్రామాల ప్రజలు కలసి, వెంటనే ఈ రహదారిని మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి మాటలకే పరిమితం?

గ్రామీణ అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నప్పటికీ, కనీస అవసరమైన రహదారులు కూడా లేకపోవడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

ప్రజల సమస్యలను, ఆవేదనను పరిగణలోకి తీసుకుని సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి, చిన్నారి గండి--పోతవరం ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దేవనకొండ మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**దేవనకొండ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను మన ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ స్వయంగా తమ చేతుల మీదుగా ఆలూరు నియోజకవర్గం వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో దేవనకొండ మండలం నుండి 8 మంది లబ్ధిదారులకు గాను 3,58,423 రూపాయలు చెక్కులు పంపిణీ చేశారు

1.ఎరుకల రాముడు (కప్పట్రాళ్ల) 40345 రూపాయలు

2.కురువ హేమావతి (అలారుదిన్నె) 31084 రూపాయలు

3.రాచకొండ లక్ష్మి (దేవనకొండ) 16900 రూపాయలు

4.గార్ల గద్ద నరసింహుడు (గుండ్లకొండ) 35000 రూపాయలు

5.తలమరి మాధమ్మ(గ్రా కోటకొండ) 42205 రూపాయలు

6.వడ్డె విజయలక్ష్మి (జిల్లెల బుడకల) 40795 రూపాయలు

7.బోయ కౌలుట్లయ్య (వెలమకూరు) 32586 రూపాయలు

8.దాసరి రామకృష్ణ (ఐరన్ బండ) 119508 రూపాయలు

పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, కప్పట్రాళ్ల మల్లికార్జున, రామదాస్ గౌడ్, ఆకుల వీరేష్, వెంకటస్వామి గౌడ్, డి ఉచిరప్ప, గుడిమిరాళ్ల కౌలుట్ల, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం పట్ల ప్రతి ఒక్కరు దేశభక్తి భావాన్ని కలిగి ఉండాలి

తాసిల్దార్ సిహెచ్ పద్మావతి

ఎస్ ఐ. టి. అనిల్ కుమార్





**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. ఫిబ్రవరి 9 అఖండ భూమి న్యూస్ )**దేశం పట్ల, జాతీయ గీతాల పట్ల ప్రతి ఒక్కరు భక్తి భావాలను పెంపొందించుకోవాలని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. వందేమాతరం జాతీయగీతం ఆమోదించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ర్యాలీ కార్యక్రమం సోమవారం చెరుకుపల్లి మండలంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి ఆధ్వర్యంలో అధికారులు, మండల స్థాయి నాయకులు ఘన స్వాగతం పలికారు. 130 మంది సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సభ్యులు నెలరోజులపాటు దేశవ్యాప్తంగా ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ర్యాలీ నిర్వాహక అధికారులు తెలిపారు. విశాఖపట్నం నుండి కన్యాకుమారి వరకు 6,500 కిలోమీటర్లు ఈ ర్యాలీ నిర్విరామంగా నిర్వహిస్తూ ప్రతి ఒక్కరు వందేమాతరం పట్ల జాతీయ భావాన్ని నెలకొల్పడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. తీర ప్రాంత భద్రత కాపాడటం వల్ల అనేక అంశాలపై ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు డ్యూటీ కమాండర్ హరిసభ డివాంగన్ తెలిపారు. ర్యాలీ సభ్యులందరికీ ఎస్ ఐ.టి అనిల్ కుమార్ తాసిల్దార్ ఆధ్వర్యంలో డీసీ చైర్మన్ ఎంఆర్కె మూర్తి, రాచంశెట్టి నాగాంజనేయులు భోజన వసతి కార్యక్రమాలను ఘనంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లాది రామకృష్ణ, దివి రాంబాబు, కొనకాల రవి కిరణ్,సొంటి సుబ్బయ్య, విశ్వంశెట్టి శీను, మండలంలోని శాఖల అధికారులు ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి




**డోన్ నియోజకవర్గం ఇంచార్జ్, గణేష్, ఫిబ్రవరి 09(అఖండభూమి న్యూస్ ):** ఉపాధి కూలీలకు నష్టం చేసే విబి.జీ. రామ్.జి చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్నే కొనసాగించాలని బేతంచర్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్.యన్నా, సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్ ల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం ఎంపీడీవో ఫజుల్ రెహమాన్, ఏపీవో విజయరాణి, డిప్యూటీ తాసిల్దార్ మారుతి, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ లకు వినతి పత్రం సమర్పించారు.బి.కే.యం.యు, సీపీఐ రాష్ట్ర సమితుల పిలుపులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, వికసిత్ భారత్ జి.రామ్.జి పథకం వల్ల రాష్ట్రాలపై గతంలో కంటే 30 శాతం అధిక భారం పడుతుందని, అందువల్ల ఉపాధి హామీ పనులు తగ్గుతాయని ఆవేదన వ్యక్తం చేశారు 2005 లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల రాష్ట్రాలపై 10 శాతమే భారం ఉండేదని, గ్రామీణ పేదలకు ఏడాదికి కుటుంబానికి రెండు వందల రోజుల ఉపాధి పనులు కల్పించాలని, కూలీలు పెరిగిన ధరలకు అనుగుణంగా 700 రూపాయలు చెల్లించాలని, ఉపాధి హామీలో యంత్రాలు, ట్రాక్టర్లను నిషేధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ కష్టజీవులకు ఉపాధిని కల్పించేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన నిర్ణయం చేసి పాత చట్టాన్నే కొనసాగించాలని కొత్తగా తీసుకొచ్చిన వికసిత్ భారత్ జిరాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, సీపీఐ నాయకులు బాలు, మధు, రవి, ఖదీర్, గోపి, పెంచలయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి,

"కామ్రేడ్" తోట జీవన్న, జిల్లా కార్యదర్శి, సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్,

ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్, (టీయూసీఐ) నవ్యంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం (ఆర్ వై ఎఫ్ ఐ) పిలుపునిచ్చారు



కార్మిక చట్టాలు అమలు, ఉపాధి చట్టం యదతదముగా అమలు, వ్యవసాయశీను కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ, నిరుద్యోగశీ సమస్యను పరిష్కరించాలని, సమస్త ప్రజల సమస్యలను పరిష్కరించాలని పిబ్రవరి 12న దేశ వ్యాప్తసార్వత్రిక సమ్మె లో పాల్గొనాలని సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న, ప్రజా సంఘాల నాయుకులు పిలుపునిచ్చారు, సమ్మె జయప్రదంకై విస్తృత ప్రచారం నిర్వహించదమైనది.. మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశం గా మార్చాలని, కార్మికులను నీరాయూదులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమయింది, కార్మిక వర్గం వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ఆరు సంవత్సరాల క్రితం 2019 2020 సంవత్సరాలలో కరోనా సమయంలో తెచ్చింది, వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడిన ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగాము, కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోర్స్ అమలుకై నోటి పై చేసి కార్పోరేట్ సంస్థలకు సులభతరంగా వ్యాపారానికి ద్వారాలు తెరిచింది, కార్పొరేట్ల ప్రయోజనాలు వారి లాభాలు పెంచేందుకు 2025 నవంబర్ 21న లేబర్ కోర్స్ అమలకు నోటిఫికేషన్ జారీ చేసింది, 2005 శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముసే సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోర్సు నోటిపై వేసింది, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజ-రాంజీ స్కీమ్ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపింది, విద్యుత్ సవరణబిల్లు 2025, విత్తల సవరణ చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100% శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతులు ఇచ్చి మరిన్ని వినాశకరమైన చట్టాలను, విల్లులను తీసుకువచ్చి సమజీవులపై దాడి చేస్తుంది, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న స్థానిక వర్గాలను కోల్పోని చావు దెబ్బ కొట్టిందని ఆయన అన్నారు, ఫిబ్రవరి 12 తారీఖున జరగబోయే దేశవ్యాప్త సార్వజక సమయాన్ని విజయవంతం చేయండి అని శ్రామిక కార్మిక వర్గానికి నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులకు కర్షకులకు రైతులకు వ్యవసాయ కూలీలకు అన్ని వర్గాలకు విజ్ఞప్తి అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్, టీ యూ సీ ఐ, నవ్యంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (ఆర్ వై ఎఫ్ ఐ )జిల్లా నాయుకులు బిడ్డక రమణ మూర్తి, గరుగుబిల్లి సూరయ్య, బొత్స మోహన్ రావు, పాడి చిరంజీవి, ప్రసాద్, గోపాల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు,

# దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో ఆహార కలుషితం

# 101 మంది గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రికి




**రంపచోడవరం,ఫిబ్రవరి 09;(అఖండ భూమి న్యూస్)**పోలవరం జిల్లా, మారేడుమిల్లి మండలంలోని దేవరపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్న ఆహార కలుషిత ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దారి తీసింది. పాఠశాలలో చదువుతున్న 227 మంది విద్యార్థుల్లో 101 మంది అకస్మాత్తుగా అస్వస్థతకు గురై రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై తీవ్ర ప్రశ్నలు తలెత్తేలా చేసిన ఈ ఘటన ప్రభుత్వ యంత్రాంగంలోని పర్యవేక్షణ లోపాలను బహిర్గతం చేస్తోంది. ఈ ఘటనపై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వర ప్రసాద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్యం స్థిరంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇంత పెద్ద సంఖ్యలో గిరిజన విద్యార్థులు అనారోగ్యానికి గురవడం పూర్తిగా వ్యవస్థల వైఫల్యమేనని వ్యాఖ్యానించారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజన నాణ్యతపై కఠిన పర్యవేక్షణ ఉండాల్సి ఉండగా, సంబంధిత అధికారులు ఆ బాధ్యతను సరిగా నిర్వర్తించలేదని ఆయన విమర్శించారు. గిరిజన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడేలా ఉన్న పరిస్థితిని తమ పార్టీ ఏ మాత్రం సహించదని స్పష్టం చేశారు. ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థులందరికీ మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు తగిన పరిహారం చెల్లించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆశ్రమ పాఠశాలల భోజన వ్యవస్థను పూర్తిగా పునఃసమీక్షించి, నాణ్యత నియంత్రణ ప్రమాణాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సోమవారం ఉదయం దేవరపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, వసతులు, నిల్వ గదులు, భోజన సరఫరా విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మాదే రామచంద్ర రావు, హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ బాలు అక్కిస, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు దిమ్మల చక్రరావు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఎస్. క్రాంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన విద్యార్థుల హక్కులు, ఆరోగ్యం, భద్రత కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ ఘటన గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య భద్రతను కాపాడేందుకు తక్షణ సంస్కరణలు అవసరమని స్పష్టంగా తెలియజేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## గంగంపాలెం వైసీపీ గ్రామ అధ్యక్షుడిగా బదిరెడ్డి శ్రీను



**గోకవరం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ రధ సారథులు శ్రీ తోట నరసింహం శ్రీ తోట రాంజీ అదేశాముల మేరకు గోకవరం మండలం గంగంపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో వైసీపీ గ్రామ కమిటీ కమిటీలు వేయడమయినది. పార్టీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గా శ్రీ బోదిరెడ్డి శ్రీను ని నియమించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాటి రాంబాబు.అబ్జర్వర్ అక్షింతల రాజా. సర్పంచ్ దాడి నాగేశ్వరరావు. ఎంపీటీసీ సభ్యులు శ్రీ దుర్గారావు. కాకినాడ జిల్లా ఆర్టిఐ వింగ్ జనరల్ సెక్రటరీ నున్నం రాంబాబు. వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ కనుసు సూరిబాబు దొర. మాజీ సర్పంచ్ శ్రీ శేషు. పార్టీ సీనియర్ నాయకులు. మల్లా కామేష్ సీనియర్ నాయకులు. వైసీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గునుపూడి లో పరదేశమ్మ వారి జాతర



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గునుపూడి గ్రామంలో మూడు సంవత్సరాలకి ఒకసారి వచ్చే శ్రీశ్రీశ్రీ పరదేశి అమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడం జరిగింది . అమ్మవారికి మంగళవారం వేకువజాము నుండి పూజలు అభిషేకములు జరిపి భక్తుల సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు భక్తులు అమ్మవారికి మ్రొక్కు బడులు చెల్లించుకొని అమ్మవారి ప్రసాదం స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని అమ్మవారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను తిలకించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు

## హుడ చైర్మన్ షేక్ రియాజ్ ను మర్యాదపూర్వం కలిసిన షేక్ ఇస్మాయిల్



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఒంగోలు పట్టణం హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హస్సేన్ భాషని అలాగే ఒంగోలు పట్టణం జనసేన పార్టీ జిల్లా నాయకులు హుడ చైర్మన్ షేక్ రియాజ్ ని యర్రగొండపాలెం నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్ మర్యాదపూర్వకంగా కలిశారు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ కమిషనర్ డైరెక్టర్ కపిల్ భాష, స్టేట్ మైనారిటీ కార్యదర్శి పటాన్ హనీఫ్ , ముస్లిం ముస్లింమైనారిటీ అధికార ప్రతినిధి స్టేట్ షేక్ మోమిన్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం వడ్డిస్తున్న నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్

వెలగా వెంకటకృష్ణారావు



**కాకినాడ జిల్లా కోటనందూరు మండలం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ యువనాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త వెలగా వెంకటకృష్ణారావు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పౌష్టికాహారం అందించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అందులో నేను భాగస్వామ్య ము అయినందున నేను చాలా గర్వపడుతున్నానని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతోనే అభివృద్ధి సాధ్యం





**ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్)**: బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, వార్డుల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 3వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బింగి లత రవి, యాట శివల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె వార్డులలోని గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి దండబోయిన మమత అనిల్ యాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు...

## మన ఓటే మన ఆయుధం..బీసీల గెలుపే మన లక్ష్యం



**రంగారెడ్డి ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బీసీఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపు నిచ్చారు. తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిసి బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓటర్లను కోరిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికలు కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్నందున బిసి అభ్యర్థులను మన ఓట్లు మనకే అన్న బీసీ సూత్రం ప్రకారం ఎస్సీ. ఎస్టీ మైనార్టీషన్ కలుపుకొని ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ రిజర్వ్ స్థానాల్లో మనవాళ్లు వారికి ఓటు వేయడం వారిని సమన్వయపరచుకొని మన అభ్యర్థులు ఉన్నచోట వారి ఓట్లు మన ఓట్లు వేయించుకొని అత్యధిక మెజార్టీతో బీసీ అభ్యర్థులు గెలిచేటట్టు చూడాలని బేరి రామచంద్ర యాదవ్ కోరారు.సంగారెడ్డి జిల్లా నల్గొండ జిల్లా మేడ్చల్ జిల్లా మహబూబ్ నగర్. వికారాబాద్ జిల్లా రంగారెడ్డి జిల్లాలో పర్యటించడం జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో పర్యటించి బిసి ముఖ్య నాయకులనుకలిసి బీసీ అభ్యర్థులను గెలిపించే విధంగా ప్రచారం కొనసాగించాలని బేరి రామచందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ ఎలక్షన్ లో కూడా బీసీలు అత్యధిక స్థానాలు గెలవడం జరిగిందని జనరల్ స్థానాల్లో కూడా చాలామంది పోటీ చేసి గెలవడం విశేషమన్నారు.బిసి ఓటరు మహాశయులారా మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధిక మొత్తంలో బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులకు కార్యకర్తలకు బిసి ప్రజానీకానికి విన్నవించారు. సంగారెడ్డి జిల్లా పర్యటనలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు సాయన్న ముదిరాజ్, రాష్ట్ర సెక్రెటరీ మారుతి ముదిరాజ్, ఆర్గనైజర్ సెక్రెటరీ హరికృష్ణ చారి, రాష్ట్ర బీసీ నాయకులు అశోక్ గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం రమేష్, రజక సంఘం కిషోర్, పద్మశాలి కృష్ణ నేత,, మేదరి మహేందర్ సంఘం కిరణ్ కుమార్, పెద్దలు కార్యకర్తలు పాల్గొని కార్యకర్తలను నాయకులను కలిశారు

## మృతురాలి పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన క్యామ



**వలిగొండ ఫిబ్రవరి 9.(అఖండభూమి న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, కీర్తిశేషులు కొనపురి సాంబశివుడు, రాములుల గార్ల మాతృమూర్తి కొనపురి లక్ష్మమ్మ మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం పార్థివ దేహానికి హుటా హుటిన లక్ష్మమ్మ నివాసానికి వెళ్లి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లో భాగంగా బృంగి వాహన సేవలో శ్రీ స్వామి అమ్మవార్లు





**శ్రీశైలంఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవ నాడైన ఈ రోజు శ్రీ స్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు,పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి. భృంగి వాహనసేవ ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో భృంగి వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక్ కర్ణాటక డోలు కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులు



**శంఖవరం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని, దానికే ఇప్పటికే అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీ ఇన్చార్జ్ గునపర్తి అపురూప్ పేర్కొన్నారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం ప్రధాన కార్యాలయంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాతా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఎస్పీ ప్రతిపాదు నియోజకవర్గ ఇన్చార్జ్ గునపర్తి అపురూప్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం నాలుగు మండలాలలో బహుజన సమాజ్ పార్టీ తరపున స్థానిక సంస్థల ఎన్నికలకు భారీ కసరత్తు చేపట్టి జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ లను పోటీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నాలుగు మండలాలలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమన్నారు. అనంతరం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అధ్యక్షులు కొంగు రమేష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ చరిత్ర సృష్టించబోతుందని, ఇప్పటికే నాలుగు మండలాలలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులను తయారు చేసిందని త్వరలో మీడియా పూర్వకంగా ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ, కోశాధికారి, శంఖవరం మండల అధ్యక్షుడు గునపర్తి రాఘవ, ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు గుడాల జాన్ తదితరులు పాల్గొన్నారు.

## గూర్రె పాప కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు



**ప్రత్తిపాడు ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):**ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామం లో గూర్రె పాప కొంతకాలంగా కాలు,చెయ్యలాగి ఆరోగ్యం బాగోలేని కారణంగా బాధపడుతున్నారని వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ నీరు పేద కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఒ నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ ఎంపీటీసీ సింద్రిపు భాస్కర్ గోనగాని అజయ్ వార్డ్ మెంబర్ తాళ్లపూడి బుజ్జి బెరే రాంబాబు 6వార్డ్ నెంబర్ దొంగరు మల్లేష్ జువ్వల దొరబాబు దాడి పుత్రయ్య జువ్వల రాజు గూర్రె వారి కుటుంబ సభ్యులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి కి ముస్తాబవుతున్న విశ్వేశ్వర స్వామి ఆలయం



**శంఖవరం ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలంలోని కత్తిపూడిలో వేంచేసి ఉన్న శ్రీ కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో 18వ ఏకాదశ ద్రవ్య రుద్రాభిషేకం, జాగరణ మహోత్సవం నిర్వహించేందుకు ఆలయంలో ఆలయ సేవా కార్యవర్గం ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మంచాల సత్యనారాయణ మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆలయంలో 11 రకాల అభిషేక ద్రవ్యములతో అత్యంత వైభవంగా ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ పూజారి ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ శర్మ మాట్లాడుతూ శివరాత్రి రోజు రాత్రి 7 గంటలకు ఆలయ ఆవరణలో 2008 ప్రమిదలతో సహస్ర జ్యోతిర్లింగార్చన, 8 గంటల నుండి లింగోద్భవ సమయం వరకు అభిషేకం నిర్వహించనున్నామని, స్వామివారికి ప్రీతికరమైన విభూదితో పాటు పాలు, పంచామృతాలతో కన్నుల పండవగా స్వామివారికి అభిషేకం నిర్వహిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం అభిషేకాన్ని తిలకించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయన తెలిపారు .భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## ఏసీబీ కి చిక్కిన పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్

రూ. 24 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఏఈ లక్ష్మీ సత్యనారాయణ చార్యులు

ఏసీబి డైరెక్టర్ అతుల్ సింగ్ ఐపీఎస్

ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తె నేతృత్వంలో ఏసీబి దాడులు..



**చిలకలూరిపేట ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ ఏసీబీ డైరెక్టర్ అతుల్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తె నేతృత్వంలోని అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు సోమవారంనాడు చిలకలూరిపేట పట్టణంలో జరిపిన దాడులు ప్రభుత్వ కార్యాలయాల్లో తీవ్ర కలకలం రేపాయి.స్థానిక పంచాయతీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ సత్యనారాయణ చార్యులు, ఒక కాంట్రాక్టర్ నుండి రూ. 24,000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. గతంలో పూర్తి చేసిన కొన్ని కాంట్రాక్టు పనులకు సంబంధించిన బిల్లులను మంజూరు చేయాలని సదరు కాంట్రాక్టర్ ఏఈని కోరారు. అయితే, ఆ బిల్లులు పాస్ చేయడానికి ఏఈ సత్యనారాయణ చార్యులు లంచం డిమాండ్ చేశారు. దీనితో విసిగిపోయిన బాధితుడు పెద్ద మస్తానయ్య ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయంలో బాధితుడి నుంచి నగదు తీసుకుంటుండగా, ముందస్తు ప్రణాళికతో దాడులు చేసిన ఏసీబీ అధికారుల బృందం ఆయనను అదుపులోకి తీసుకున్నారు.అనంతరం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తె. ఈ దాడులలో అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తె పాటు ఇనస్పెక్టర్లు నాగరాజు సుబ్బారావు. సురేష్. మన్మధరావు.ఎస్ ఐ లు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'లైన్స్ క్లబ్' బాసట

- 24 వేల రూపాయల విలువైన బెంచీలు వితరణ



**దుమ్ముగూడెం,ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్మాగూడెం మండలంలోని రామారావు పేట గ్రామం,ఒడ్డు గుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డాక్టర్స్ ఫ్యామిలీ లైన్స్ క్లబ్ సభ్యులు అండగా నిలిచారు.పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ. 24,000 విలువైన బల్లలను (డెస్క్‌లు) సోమవారం వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లైన్స్ క్లబ్ తమ వంతు సాయం అందించింది.ఈ బల్లల ఏర్పాటుతో విద్యార్థులు కింద కూర్చోవాల్సిన అవసరం లేకుండా, సౌకర్యవంతంగా పాఠాలు వినే అవకాశం కలిగింది.మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను గుర్తించి, పిల్లల విద్యకు తోడ్పడుతున్న క్లబ్ సభ్యులను గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ..డాక్టర్స్ ఫ్యామిలీ మెంబర్ లు కమలా రాజశేఖర్,వనజ మోహనరావు,భారతి నారాయణ్ రావు,పవన్,సిద్దారెడ్డి,నరసింహ చారి ..పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,జె .జ్యోతి ..లైన్స్ క్లబ్ బాధ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీలో పర్యటించిన మిషన్ భగీరథ ఈఈ మల్లేష్



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** రానున్న వేసవికాలం దృష్ట్యా...నీటి ఎద్దడి లేకుండా బూర్గంపహాడ్ గ్రామ ప్రజలు అవసరాలు ఇతరత్రా నీటి వినియోగాలపై స్థానిక సర్పంచ్ మందా నాగరాజు సమక్షంలో సంబంధిత విద్యా, వైద్య,అంగన్వాడీ,గ్రామ సముదాయాలలో ఎలాంటి నీటి ఎద్దడి(కొరత) లేకుండా ప్రజావసరాల దృష్ట్యా ముందస్తుగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో స్థానిక నేతలు మరియు సంబంధిత సిబ్బందికి దిశనిర్దేశం చేసిన మిషన్ భగీరథ ఈఈ శ్ మల్లేష్.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గుండె వెంకన్న,టీపీసీసీ లీగల్ సేల్ జిల్లా కోఆర్డినేటర్ భజన సతీష్ కుమార్ పలు విభాగాల అధికారులు,సంబంధిత సిబ్బంది,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మైక్రోబయాలజీ గోల్డ్ మెడలిస్ట్‌కు లయన్స్ క్లబ్ ఎమ్మెల్యేల సహకారం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** మైక్రోబయాలజీ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన పేద విద్యార్థి శ్రీపతి ఉదయ్ కుమార్‌కు ఆస్ట్రేలియాలోని ఆర్ఎమ్ఐటి యూనివర్సిటీలో మైక్రోబయాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునే అవకాశం లభించింది. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు ఆటంకం ఏర్పడడంతో స్థానిక శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్ వివేకానంద ను ఆర్థిక సహాయం కోసం ఆశ్రయించారు. విద్యార్థి అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యులకు విషయం తెలియజేశారు. ఎమ్మెల్యే సిఫారసు కి స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఉదయం రూ.1,30,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తాను సిఫారసు చేసిన మూడు రోజులలోనే విద్యార్థికి అండగా నిలిచేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని, అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాగే పేద విద్యార్థులకు సహకారం అందించాలని లయన్స్ క్లబ్ సభ్యులను కోరారు. నియోజకవర్గంలో పేద విద్యార్థులు వైద్య, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసుకునేందుకు తన వంతుగా ఎల్లప్పుడూ ఆర్థిక సహాయం అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ విజయ్ కుమార్ శెట్టి, సీనియర్ సభ్యులు చల్లా శ్రీనివాస రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోలా వెంకటేష్, ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు గౌడ్, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** మేడ్చల్ ఫిబ్రవరి 12 నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆధ్వర్యంలో ఆదివారం ఆయన కార్యాలయంలో సిపిఐ నాయకులు, కార్మికులు, గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు జరుగుతున్న జాతీయ సమ్మెలో ప్రతీ కార్మికుడు బాధ్యతగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె కీలకమని తెలిపారు.. కార్మికవర్గం ఐక్యంగా ముందుకు సాగితేనే హక్కులు సాధ్యమవుతాయని తెలిపారు.

## చండూరు మున్సిపాలిటీ 9వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం...!

అభ్యర్థి కలిమికొండా పారిజాత-జనార్ధన్ ధీమా!

ఇంటింటి ప్రచారంతో ప్రజలనుండి విశేష స్పందన!







**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కలిమికొండా పారిజాత-జనార్ధన్ గారు తన ప్రచారాన్ని ఉధృతం చేశారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..9వ వార్డు అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని తెలిపారు..వార్డులో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, మరియు రోడ్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు,కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న నమ్మకం, వార్డు ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలే తనను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు..

అభివృద్ధి లక్ష్యం...!

వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే ప్రధాన అజెండా..

ప్రజల మద్దతు...!

ప్రచారంలో భాగంగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, కాంగ్రెస్ గెలుపుపై పూర్తి ధీమాతో ఉన్నామని తెలిపారు..

ప్రజా సేవ...!

అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని పారిజాత-జనార్ధన్ స్పష్టం చేశారు...!

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం





**ఆలేరు ఫిబ్రవరి 9.(అఖండభూమి న్యూస్):** ప్రజల ఓట్లతో గద్దెనెక్కి, కార్పొరేట్ సంస్థలకు సేవ చేస్తూ, అన్ని వర్గాల ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఖరిని తప్పుపడుతూ సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు, మదనపల్లి గ్రామాలలో ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియుల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను వేరువేరుగా దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్దన్ లు మాట్లాడుతూ పార్లమెంటులో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల మద్దతుతో ఏర్పడిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని రైతు, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడం తగునా అని ప్రశ్నించారు. విత్తన, విద్యుత్ సవరణ, రైతు బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లు కార్మికులపై పిడుగు పాటు లాంటివని అన్నారు. యాజమానులు కార్మికుల శ్రమను దోచుకోవడానికి లేబర్ కోడ్లు యాజమాన్యాలకు చక్కగా ఉపయోగపడతాయని అభివర్ణించారు. కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొని అమలు చేసేందుకు పూనుకోవడం ద్వారా దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ల అమలును తక్షణమే ఒక సంహరించుకోవాలని సూచించారు. అమెరికా దేశంతో చేసుకున్న మధ్యంతల వాణిజ్య ఒప్పందం మూలంగా భారతదేశంలోని పరిశ్రమ, వ్యవసాయం, పశు పోషణ రంగాలతో పాటు ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విత్తన విద్యుత్ సవరణ, విబి జీ రామ్ జీ బిల్లులు రైతాంగం అస్తిత్వాన్ని చేస్తాయని అన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్తు ఉత్పాదన, సరపర లను కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడం వలన రాష్ట్రాలు విద్యుత్ విషయంలో బలహీన పడతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలు అవుతే ఉచిత విద్యుత్ పథకం పేదలు ఉపయోగించడం అసాధ్యం అవుతుందని అన్నారు. కేంద్రం రాష్ట్రలపై పెత్తనం చెలాయించడం మానుకోవాలని సూచించారు. కార్మిక వర్గం అనేక జయ ప్రయాసాలకు వచ్చి పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నూతన నాలుగు లేబర్ కోడ్ల ద్వారా కార్మికుల హక్కులను హరించి వేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ పోరాట చరిత్ర, త్యాగాలు లేని బిజెపి నేడు కార్మిక చట్టాలను రద్దు చేయడం, యాజమాన్యాలకు అనుకూలమైన నూతన లేబర్ కోర్టులను అమలు చేయడం ద్వారా కార్మికులు అర్ధాకలితో అలమటించి, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వెంటనే ఉపసంహరించుకొని, పాత కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, మందనపల్లి ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, జిల్లా ప్రజా సంఘాల నాయకులు మారుజోడు సిద్దేశ్వర్, తమ్మడి అంజయ్య, కడకంచి సత్యనారాయణ, కొమ్మిడి గోపాల్ రెడ్డి, గోవిందు పరమేష్, గోధుమ కొమురయ్య, మారుజోడు నరసయ్య, ఎలగందుల సిద్ధులు, మారుజోడు కుమార్, ఆర్ ఉదయ్, కడకంచి రమేష్, తమ్మడి రమేష్, కుర్రి మార్కండేయ, కొత్తపేట వీరమల్లు, కళ్లెపు నరసింహులు, వడ్డేపల్లి సాయి, ఆయా గ్రామాల రైతులు బండి కొమురయ్య, ధైతాల నరసయ్య, బీజాని సత్తయ్య, అంజయ్య, కట్టెగుమ్ముల సిద్ధారెడ్డి, కొత్తోజు నరసింహులు, ముద్దపాక చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు....

# సరస్వతి పార్థివ దేహాన్ని విద్యార్థుల వైద్య.విద్య అవసరాల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజ్ కు అప్పగింత



**హైదరాబాద్ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ సరస్వతి పార్థివ దేహం మంగళవారం సి ఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమం ఆవరణలో వుంచబడింది. సి ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు కంభంపాటి అజయ్ కుమార్, కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ ట్రెజరర్, వృద్ధాశ్రమం డైరెక్టర్ వి. చెన్నకేశవరావు, సిఆర్ పాలిక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కె. రజని, సి ఆర్ ఫౌండేషన్ తరపున పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు.డాక్టర్ సరస్వతి కుమారుడు శ్రీనివాస్ కు సానుభూతిని వ్యక్తపరిచారు.డాక్టర్ సరస్వతి గత 21 సంవత్సరాలుగా ఆశ్రమంలోనే ఉంటూ ఆశ్రమ సలహామండలి సభ్యురాలిగా ఆశ్రమ అభివృద్ధికి,సి ఆర్ ఫౌండేషన్, మహిళా సమాఖ్య పలు సామాజిక కార్యకలాపాలకు ఎన్నో విధాలుగా తోడ్పాటు అందించారు.సి ఆర్ ఫౌండేషన్ ఆరోగ్య కేంద్రంలో ఆమె కంటి వైద్యురాలిగా 11సంవత్సరాలు ఉచిత సేవలందించారు. సి ఆర్ పాలిక్లినిక్ మెడికల్ క్యాంపులకు, ఆశ్రమంలో వసతులు, సౌకర్యాలకు, సిబ్బంది సంక్షేమానికి వ్యక్తిగతంగా.ఆర్థికంగా తుదిశ్వాస వరకు తోడ్పాటు అందించారని ఆమె సేవలను పలువురు కొనియాడారు.ఏ ఐ టి యు సి మాజీ కార్యదర్శి డా. బి.వి. విజయలక్ష్మి, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యభట్ల కల్పన, సభ్యులు ప్రేమ పావని, పల్లా విజయ, కె. జ్యోత్స్న, డి. కృష్ణకుమారి, డాక్టర్ పి. రాజశ్రీ, వి.లలిత, సీనియర్ జర్నలిస్ట్ ఏ.బి. కె ప్రసాద్, మల్లంపాటి వెంకటేశ్వర రావు,హోమ్ కమిటీ సభ్యులు రాజేంద్ర రావు, తమ్మారెడ్డి తాన్య, హోమ్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు, ఆశ్రమ వాసులు, సిబ్బంది డాక్టర్ సరస్వతి బంధుమిత్రులు నివాళులర్పించారు. తదుపరి ఆమె పార్థివ దేహాన్ని విద్యార్థుల వైద్య విద్య అవసరాల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజ్ కు ఆమె కుమారుడు శ్రీనివాస్ చే గాంధీ మెడికల్ కాలేజ్ విద్యార్థులు,అనాటమి డిపార్ట్మెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సంగీత, డాక్టర్ వినయ్ సమక్షంలో అప్పగించారు.

# ఈ నెల 12న జరుగు సమ్మెను విజయవంతం చేయాలనీ కార్మికులను కోరిన సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు




**బెల్లంపల్లి ఫిబ్రవరి 09(అఖండ భూమి న్యూస్ ):** ఈ నెల 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని,నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జేఏసీ ) ఆధ్వర్యంలో గోలేటి వర్క్ షాప్ అలాగే గోలేటి జిఎం కార్యాలయం నందు దేశవాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను కలవడం జరిగినది.ఈ కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ...కార్పొరేట్లకు అనుకూలంగా కాంట్రాక్ట్ ఈకరణకు దారులు తెరుస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత వేతన భద్రత లేకుండా ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ అమలు చేయుటకు పూనుకున్నారు అని అన్నారు.ప్రైవేటీకరణకు అడ్డంకిగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు మార్చడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నారు.ఇప్పటికే దేశంలోని నవరత్నా మినీ రత్న మహారత్న కంపెనీలను ఆదాని అంబానీ జిందాల్ లాంటి కంపెనీలకు కట్టుబెట్టిన కేంద్ర ప్రభుత్వం బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడంతోపాటు ముఖ్యంగా సింగరేణి సంస్థను కూడా నిర్వీర్యం చేయడానికి సింగరేణి ఎక్స్ ప్లోరేషన్ చేసిన బొగ్గు నిల్వలను కార్పొరేట్ల కట్టబెట్టడానికి దాంట్లో భాగమే ఈ విధానాలు కాబట్టి రేపు 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గని కార్మిక వర్గం అంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పీ.రాజబాబు,శివారెడ్డి, భోగె రవీందర్,టిఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ టీ.మని రామ్ సింగ్,జీ. దుర్గయ్య,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా,బండారి తిరుపతి ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్,అంబాల మహేందర్,సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,ఎన్నాం శంకర్ బెల్లంపల్లి ఏరియా బాధ్యులు,నీరటి రాజన్న టిఎస్యుఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏఐఎఫ్ టు యు రాష్ట్ర నాయకులు ఏం. పోషమల్లు తదితరులు పాల్గొన్నారు...

## చండూరు మున్సిపల్ 9వ వార్డులో జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం...!








**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల వేళ 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కలిమికొండా పారిజాత-జనార్ధన్ తన ప్రచారంతో వార్డులో దూసుకుపోతున్నారు. ఆదివారం వార్డు పరిధిలోని పలు వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించి, రాబోయే రోజుల్లో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు..

ప్రజల సమస్యల గుర్తింపు...!


ఇంటింటికీ వెళ్తూ డ్రైనేజీ, మంచినీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి సమస్యలపై స్థానికులతో స్వయంగా మాట్లాడారు..

అపూర్వ స్పందన...!

మహిళలు, వృద్ధులు మరియు యువత పారిజాత-జనార్ధన్ ఘనస్వాగతం పలుకుతూ తమ మద్దతును ప్రకటిస్తున్నారు..అభ్యర్థి మాటల్లో "9వ వార్డు ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు మరువలేనివి. ప్రతి ఇంటి కష్టసుఖాల్లో తోడుంటూ, వార్డును క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడమే నా లక్ష్యం. హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను."--- కలిమికొండా పారిజాత-జనార్ధన్..

## వివేకానంద గెలుపు ద్వారానే వార్డు అభివృద్ధి సాధ్యం

**క్యామ వెల్లడి....**



**భువనగిరి ఫిబ్రవరి 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల ఆరో వార్డుకు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి కొలుపుల వివేకానంద గెలుపు ద్వారానే వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం అన్నారు. సోమవారం నాడు సిపిఎం రాష్ట్ర నాయకురాలు బట్టుపల్లి అనురాధ, బిఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ తో కలిసి ఆయన వార్డు పరిధిలోని ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న వివేకానంద గెలుపు వర ప్రజలకు అన్ని రకాల సేవలు అందుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జనగాం పాండు, సిపిఎం జిల్లా నాయకులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, సిపిఎం, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## సర్పంచులకు నూతన బాధ్యతలు అప్పజెప్పిన ప్రభుత్వం



**హైదరాబాద్ ఫిబ్రవరి 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్లకు నూతన అధికారాలను కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుండి అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచులు చూసుకునేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులను జారీ చేసింది. పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్వాడీ కేంద్రాల బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గతంలో రెండేళ్లపాటు గ్రామాలలో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడి తప్పిందని చెప్పింది. అనేకచోట్ల పౌష్టాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుతీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలను అప్పగించాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సర్పంచుల నేతృతంలో ప్రత్యేక కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనుంది. కమిటీలకు సర్పంచ్ చైర్మన్గా వ్యవహరించనుండగా 11 మంది సభ్యులు కమిటీలు ఉంటారు. అంగన్వాడీ టీచర్ కన్వీనర్ గా, ఏఎన్ఎం, పాఠశాల సైన్స్ టీచర్, విశ్రాంత ఉద్యోగి, చిన్నారుల తల్లిదండ్రులు ఇందులో కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపింది. ఈ కమిటీ ప్రతినెలా కేంద్రాలకు తరపున అవుతున్న బియ్యం, పప్పు, అమృతం, కోడిగుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీ తనకి చేస్తుంది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని సైతం పరిశీలించనున్నారు. లక్షల రూపాయల విలువైన పౌలుగా ఆహారం లభించాలని సక్రమంగా అందిరా పర్యవేక్షించడమే ఈ కమిటీ ప్రధాన విధి....

## పేరిని నృత్యానికి ప్రశంసలు...

ప్రశంస పత్రాలతో అభినందించిన ఆలయ ఈవో...



**రాజపేట ఫిబ్రవరి 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యులు డాక్టర్ సామల సురేష్ వాణి దంపతుల కుమార్తె, చిన్నారి సామల రేణు శ్రీ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత పేరిని నాట్యం చేసి, భక్తుల ప్రశంసలను అందుకున్నారు. స్వామి వారి జన్మ నక్షత్రం అయిన స్వాతి నక్షత్రం ఈ సందర్భంగా ఆదివారం నాడు యాదగిరిగుట్ట కొండపైన కళావేదికలో శ్రీ చంద్రకళ నిలయంలో నృత్య మాస్టర్ పెరుమాండ్ల సంతోష్ ఆధ్వర్యంలో సామల రేణు శ్రీ నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో భవాని శంకర్ చిన్నారిని అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. చిన్నతనం నుండే రేణు శ్రీ నాట్యంలో ప్రత్యేక శిక్షణలు పొంది, అనేక చోట్ల నృత్య ప్రదర్శన చేశారు. అనేక ప్రశంసా పత్రాలను, బహుమతులను, జ్ఞాపికలను రేణు శ్రీ అందుకున్నట్లు తెలిపారు. తన గురువు శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నాట్యం నేర్చుకోవడంతోపాటు ప్రత్యేక గుర్తింపు పొంది, పెద్దల ఆశీర్వచనం పొందుతున్నట్లు తెలిపారు. రాజపేట మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నారు చదువు, ఆటలలోనూ అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ, పలువురి మండలాలను పొందుతున్నారు.

# వార్డు సమగ్ర అభివృద్ధి బిజెపి అభ్యర్థికే సాధ్యం

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య...




**ఆలేరు ఫిబ్రవరి 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు సమగ్ర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే సాధ్యం అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. సోమవారం నాడు ఎన్నికల ప్రచారానికి చివరి రోజు సందర్భంగా ఆయన వార్డులో పర్యటించి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కోటి రూపాయలతో 28వ వార్డును అభివృద్ధి చేశా

-అభివృద్ధి చేసాము - ఓట్లు అడుగుతున్నాము..

-మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా..

-28వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి నజ్నిన్ సుల్తానా అతిక్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, రెండవసారి వార్డు ప్రజలందరు ఆశీర్వదించి గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేస్తానని ఇండిపెండెంట్ అభ్యర్థి నజ్నిన్ సుల్తానా అతిక్ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు 28వ వార్డులో నాజ్నిన్ సుల్తానా అతిక్ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తానన్నారు. కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్డు, మురికి కాలువలు నిర్మించానని చెప్పారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను ఇంటింటికి తిరిగి మంజూరు చేయించానన్నారు. మీ సేవకురాలిగా ఉంటూ పనులు చేశానని తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున కూర్చి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మీఅందరిలో ఒకరిగా ఉంటూ అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలందరూ ఆశీర్వదించి మరోసారి గెలిపించి వార్డు అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. పాలకురాలిగా కాదు సేవకురాలిగా ఉంటూ అన్ని పనులు చేస్తానన్నారు. అనంతరం మద్దతుదారులు మహిళలు, యువకులతో కలిసి కాలనీలో ర్యాలీ నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేసి కుర్చీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్ దేవుళ్లను కోరారు.

# 18వ వార్డుకు సేవకురాలిగా ఉంటా

-ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన న్యాయవాదులు..

-18వ వార్డులో భారీ ర్యాలీ, ప్రచారం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 18వ వార్డు ప్రజలందరూ చేతు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా సంగీత ఖాందేష్ శ్రీనివాస్ ను గెలిపించాలని న్యాయవాదులు ఇంటింటి ప్రచారం చేసి ఓటర్లను కోరారు. ఆర్మూర్ లోని 18వ వార్డులో గల రంగాచారి నగర్, జర్నలిస్ట్ కాలనీలలో సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి సంగీత ఖాందేశ్ శ్రీనివాస్ ప్రచారం చేశారు. తాను గెలిస్తే వార్డులోని ప్రధాన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డు, పింఛన్లు, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయిస్తానన్నారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. న్యాయవాదులు ఇంటింటికి తిరిగి చేతు గుర్తుకు ఓట్లు వేసి సంగీతను గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, సీనియర్ న్యాయవాదులు కృష్ణ పండిత్, బేతు జగదీష్, వెంకట్రావు షిండే, ఎరగట్ల గణేష్, కిరణ్, శ్యామ్ యాదవ్, రాజేందర్, తాళ్ల శ్రీనివాస్, ప్రవీణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు ఖాందేశ్ సత్యం, ఎస్ కె బబ్లు, మోసిన్, శ్రావణ్, అక్షయ్, సావంత్, కాలనీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఆదరించి, ఆశీర్వదిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

నాయకురాలిగా కాకుండా, సేవకురాలిగా పనిచేస్తా....

సిపిఎం అభ్యర్థి రాములమ్మ....



**మోత్కూర్ పిబ్రవారి 9.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అశీర్వదించి,ఆదరిస్తే వార్డును అభివృద్ధి చేస్తానని సిపిఎం పార్టీ అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములు హామీ ఇచ్చారు. సోమవారం నాడు ఎనిమిదవ వార్డు పరిధిలోని సుందరయ్య కాలనీ, వడ్డెర కాలనీ, మెయిన్ రోడ్డు, వెంకటేశ్వర కాలనీలలో ఆమె పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను ఆదరించి, ఆశీర్వదించి, ఓట్లు వేసి గెలిపిస్తే వార్డులో మంచినీటి సౌకర్యం, విద్యుత్ వీధిలైట్లు, లైబ్రరీ, జిమ్, నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్లను తొలగించే వరకు పోరాటం చేస్తానని అన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించి, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కసారి అవకాశం కల్పించి, వార్డు అభివృద్ధి కోసం పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, జిల్లా నాయకులు బొల్లు యాదగిరి, మద్దేపురం రాజు, రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, గుండు లక్ష్మి, మద్దేపురం రేణుక, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి లక్ష్మణ్, ఎలగందుల సత్యనారాయణ, గంగుల రాములు, తదితరులు పాల్గొన్నారు....

# ఇతర పార్టీలకు దిమ్మదిరిగేలా బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి

-19వ వార్డుకు సేవకురాలిగా ఉండి పనులు చేస్తా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కాంగ్రెస్ పార్టీ టికెట్టు దక్కకున్న 19వ వార్డు ప్రజల అండతో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచానని బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి దియా అగర్వాల్ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, విద్యానగర్, మహాలక్ష్మి కాలనీలలో సోమవారం బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ భారీ ర్యాలీని నిర్వహించారు. ప్రముఖ యాంకర్, సోషల్ మీడియా స్పోక్ పర్సన్ భార్గవి కళ్యాణితో కలిసి దియా అగర్వాల్ మాట్లాడారు. తన అన్న విజయ అగర్వాల్ ఇచ్చిన అండతో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. విద్యావంతురాలినైన తనను గెలిపిస్తే సేవకురాలిగా ఉండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇలాంటి రాజకీయ కుళ్ళు కుతంత్రాలు లేవని, ధనార్జన ఆశించకుండా ప్రజలలో ఒకరిగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉండి ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానన్నారు. మూడు సంవత్సరాల నుంచి విజయ్ అగర్వాల్ వార్డులో తిరుగుతూ అభివృద్ధి పనులు చేయించారన్నారు. తన గుర్తు బ్యాట్ కు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఎన్టీఆర్ కాలనీలోని రోడ్డు సమస్యను పరిష్కరించారన్నారు.

## మోసం చేసిన పార్టీని నమ్మొద్దు

19వ వార్డు స్వతంత్ర అభ్యర్థి దియా అగర్వాల్ కు మద్దతుగా ప్రముఖ యాంకర్, సోషల్ మీడియా స్పోక్ పర్సన్ భార్గవి కళ్యాణి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మోసం చేసిన పార్టీని నమ్మవద్దని, నమ్మి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. సిరి సంపద ఉన్న ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన దియా అగర్వాల్ బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో కఠిన తీర్పు

నిందితుడికి 20 ఏళ్ల జైలు -- రూ.5 లక్షల నష్టపరిహారం ఆదేశం




**వికారాబాద్, ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** వికారాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ వికారాబాద్ కోర్టు శిక్ష ఖరారు చేసింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 2023లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెం.150/2023గా నమోదైన ఈ కేసులో వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామానికి చెందిన నరేందర్ అలియాస్ నరేష్ అనే వ్యక్తి మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం మరియు సంబంధిత ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు విచారణ వికారాబాద్‌లోని మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో గౌరవ న్యాయమూర్తి సి.హెచ్. చంద్ర కిషోర్ సమక్షంలో జరిగింది. పోలీస్ అధికారులు సమర్పించిన శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన అనంతరం నిందితుడిపై నేరం రుజువైందని కోర్టు తేల్చింది. దీంతో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో పాటు రూ.20 వేల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. అలాగే బాధితురాలి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ద్వారా రూ.5 లక్షల నష్టపరిహారం అందజేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అప్పటి దర్యాప్తు అధికారులు టి. శ్రీను (అప్పటి వికారాబాద్ సీఐ), బి.వి. సత్యనారాయణ (అప్పటి ఎస్‌డిపిఓ), అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దోస్, ప్రస్తుత సీఐ కె. రఘు కుమార్, కోర్టు లైజనింగ్ అధికారి ఎస్. నిరంజన్ గౌడ్, భరోసా సెంటర్ ప్రతినిధులు శ్వేత (ఎస్ఐ), కీర్తి ఆకుల, కోర్టు డ్యూటీ అధికారులైన ఎల్. నరేందర్ (ఏఎస్ఐ), జి. మణిక్ ప్రభు (పీసీ)లను ప్రశంసించారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# ఓట్ల లెక్కింపులో పారదర్శకతకు ప్రాధాన్యం ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి: కలెక్టర్ విజయేందిర బోయి






**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి09. (అఖండ భూమి న్యూస్ ) :** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఓట్ల లెక్కింపును నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11న మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలలో జరిగిన పోలింగ్ అనంతరం ఫిబ్రవరి 13న జరగనున్న ఓట్ల లెక్కింపు అత్యంత కీలక దశ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో పాల్గొనే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు లెక్కింపు విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ దశ నుంచి ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియపై వారు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపును సజావుగా, న్యాయంగా, విశ్వసనీయంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ సిబ్బందికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. లెక్కింపు సమయంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని తెలిపారు. రికౌంటింగ్‌కు సంబంధించి అభ్యర్థుల నుంచి ఏవైనా అభ్యర్థనలు వచ్చినట్లయితే వాటిని తప్పనిసరిగా రాతపూర్వకంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. రీకౌంటింగ్‌ను ఆమోదించాలా లేదా తిరస్కరించాలా అనే తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారుల విచక్షణ ఆధారంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. లెక్కింపు కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారికి తప్ప ఇతరులకు మొబైల్ ఫోన్లు అనుమతించరాదని సూచించారు. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తైన వెంటనే కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని చెప్పారు. లెక్కింపు అనంతరం అభ్యర్థుల ఫలితాలను జిల్లా ఎన్నికల అధికారుల అనుమతితోనే ప్రకటించాలని ఆదేశించారు. ఒకవేళ పోటీలో ఉన్న అభ్యర్థులకు సమాన ఓట్లు వచ్చినట్లయితే డ్రా పద్ధతిలో విజేతను నిర్ణయించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐఏఎస్ మాట్లాడుతూ రీకౌంటింగ్‌కు సంబంధించిన అంశాల్లో ఏవైనా సందేహాలు తలెత్తితే ఎన్నికల నియమావళి ప్రకారం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్లు కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లకు విధులు, బాధ్యతలపై విపులంగా అవగాహన కల్పించారు. మాక్ శిక్షణ ద్వారా లెక్కింపు సమయంలో చేయాల్సిన పనులను ప్రదర్శించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించి, అనంతరం బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్ల లెక్కింపు చేపట్టాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, పి.ఓ డైరీ, పేపర్ సీల్ అకౌంట్, విజిట్ షీట్‌లను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్‌డీఓ నవీన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి, ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, డీఈఓ ప్రవీణ్ కుమార్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్, నాగరాజ్, రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 10 కోట్లు దాటిన మేడారం జాతర ఆదాయం...



**ములుగు ఫిబ్రవరి 9. (అఖండభూమి న్యూస్):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన హుండీ ఆదాయం 10 కోట్లు దాటింది. ఇప్పటివరకు నాలుగు రోజులలో లెక్కించిన మేడారం జాతర హుండీల ద్వారా 10.71. 22. 116 రూపాయల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. మొదటిరోజు 125 ఉంది లను లెక్కించగా, రెండవ రోజు 160, మూడవరోజు 140, నాలుగవ రోజు 200 హుండీలను లెక్కింపు చేశారు. నాలుగవ రోజు హుండీల లెక్కింపులో రెండు కోట్ల 64 లక్షల 75. 757 రూపాయల ఆదాయం వచ్చింది. మొత్తం నాలుగు రోజులలో మొత్తం 625 హుండీలను లెక్కించగా 10 కోట్ల పైగానే ఆదాయం వచ్చింది.....

# బిఆర్ఎస్ అవినీతి అడ్డా.. బిజెపి విభజన రాజకీయాల క్రీడ..!

చేయి' గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం...

కామారెడ్డి గడ్డపై షబ్బీర్ అలీ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై విమర్శల గర్జన..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని 09, 10, 11, 13, 32 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృత స్థాయిలో ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన బిఆర్ఎస్ కుటుంబ పాలనను, బిజెపి ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ప్రసంగం చేశారు. అబద్ధాల బిఆర్ఎస్. విభజన బిజెపి రెండింటినీ బంగాళాఖాతంలో కలపాలి మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. కాళేశ్వరం వారి ఏటీఎం.. ధరణి వారి ధనదాహం బిఆర్ఎస్ పై షబ్బీర్ అలీ నిప్పులు చెరిగారు. పదేళ్ల కాలంలో నీళ్లు ఫామ్ హౌస్ కు, నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లాయి. నీళ్ళు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షలను కాలరాసి, కేవలం ఒక్క కుటుంబం మాత్రమే లబ్ధి పొందింది. ధరణి పోర్టల్ సామాన్య రైతులకు శాపంగా మారింది," అని షబ్బీర్ అలీ విమర్శించారు. బిజెపి - బిఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు అన్నారు. బిజెపి ఎమ్మెల్యే వైఖరిని తప్పుబడుతూ, ఢిల్లీలో దోస్తీ - గల్లీలో కుస్తీ పడుతున్నట్లు ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి. బిఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అన్నారు. ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ, మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి నైజమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా ఇచ్చారన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు. మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగాలి కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అభివృద్ధికి బాట వేయాలి. ఈ ప్రచారంలో వార్డు అభ్యర్థులు స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం కప్ జిల్లాస్థాయి అర్చరి పోటీలు ప్రారంభించిన సర్పంచ్ ఐరేని నరసయ్య, జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తీగల తిరుమల్ గౌడ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ గడికోటలోని మైదానంలో సోమవారం సీఎం కప్ జిల్లా స్థాయి అర్చరి పోటీలను దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య, జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తీగల తిరుమల్ గౌడ్ ప్రారంభించారు. రాష్ట్ర ఆర్చరీ సంఘం అధ్యక్షుడు కామినేని అనిల్ కుమార్ సహకారంతో ఈ పోటీలను దోమకొండ లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇండియన్ రౌండ్ బాలికల విభాగం 30 మీటర్ల జి.సహస్ర, బాలుర విభాగంలో ఎస్.కె.రెహాన్ ఎంపికయ్యారు. ఇండియన్ రౌండ్ 40 మీటర్లలో బాలికలు ఎన్.భావన, బాలుర విభాగంలో పిఆర్.రామచరణ్ ఎంపికయ్యారు. రికర్వ్ రౌండ్‌లో బాలికల విభాగంలో బి.వర్షిణి, పి.నక్షత్ర, బాలుర విభాగంలో నవీన్, ఎస్. స్నేహిత్ ఎంపికయ్యారు. కాంపౌండ్ రౌండ్ 50 మీటర్ల లో శ్రీ వైష్ణవి ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ క్రీడాకారులను అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఈ క్రీడాకారులు ఖమ్మంలో నిర్వహించే సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడి నరసింహారెడ్డి, గడికోట ట్రస్టు మేనేజర్ బాబ్జి, విలువిద్య శిక్షకులు ప్రతాప్ దాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, నాయకులు మర్రి శేఖర్, సిద్ధ రాములు, రాజేందర్, రమేష్ గౌడ్, జాతీయ క్రీడాకారిణి సింధుజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్లతో కలిసి ప్రచారం నిర్వహించిన సినీ నటులు సుమన్




**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి ప్రముఖ సినీ నటులు సుమన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. సినీ నటులు సుమన్ ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన సందడితో ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో ప్రచారం విజయవంతంగా సాగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.....

# నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తాం

నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు...

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు....





**ఆలేరు ఫిబ్రవరి 9. (అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఎన్నికల సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులకు శిక్షణ ఇచ్చామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

ప్రభుత్వ విప్ బీర్ల, ఎంపీ చామల....



**జనగామ ఫిబ్రవరి 9. (అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ప్రజలను కోరారు. సోమవారం నాడు జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గాధరి సిద్ధిరాములు, 21వ వార్డులో కడకంచి బాలమణి శ్రీనివాస్, 23వ వార్డులో బల్దే మల్లేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అన్ని వార్డుల అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వార్డులలో కార్నర్ సమావేశాలను నిర్వహించి, భారీ ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉత్సాహపరిచి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉందని అన్నారు, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించగలిగేది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు, మున్సిపాలిటీల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559